నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 08 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఆశ వర్కర్లవి గొంతెమ్మ కోర్కెలు కావు...!

- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



ఆశ వర్కర్లవి గొంతెమ్మ కోర్కెలు కావని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె13వ రోజుకు చేరుకున్న సందర్భంగా వారికి ఎమ్మెల్యే మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందే కానీ వారీ బాగోగులు తెలుసుకోవడంలో విఫలమైందన్నారు. న్యాయ బద్ధంగా ఆశ వర్కర్లు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు వారు చేసిన సేవలు మరువలేనివి పేర్కొన్నారు. ప్రాణాలు పణంగా పెట్టీ వారు సేవలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకవడం అత్యంత బాధాకరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి శివ ప్రసాద్,అక్బర్ పేట్ భూంపల్లి మండల అధ్యక్షులు అరిగే కృష్ణ, నాయకులు విబిషన్ రెడ్డి, చింత సంతోష్, సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి

నవతెలంగాణ-మునిపల్లి



గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఖమ్మంపల్లి గ్రామములో సిడబ్ల్యూసి సభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష దామోదర పర్యటించి అందరితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ప్రతి ఒక్కరికి అభివృద్ధి పథకాలు అందుతాయన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే కుటుంబ పాలన అవుతుందని, అదే కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజా పాలన సమపాలన జరుగుతుందని రాష్టం అభివృద్ధి చెందుతుందన్నారు.

ఆశా కార్యకర్తలకు రూ.18 వేల వేతనమివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ. సాయిలు

నవతెలంగాణ- జోగిపేట

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు చేపట్టిన సమ్మె శనివారం 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా 24 గంటల నిరాహార దీక్షలను స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని కోరారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. 20 ఏళ్లు వైద్య సేవలు అందిస్తున్న ఆశాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. ఈనెల 9న హైదరాబాద్లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, ఆశా వర్కర్లు యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, జిల్లా సహాయ కార్యదర్శి సంగీత, నాయకురాలు మరియమ్మ గంగమ్మని, రేణుక, శిరీష, మానెమ్మ, సంతోష పరంజ్యోతి, అంజమ్మ, నందిని, లావణ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ- జిన్నారం

ఆశా కార్మికుల సమ్మెను రాష్ట్రంలో మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 9న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. . మండల కేంద్రమైన జిన్నారం లో కొనసాగుతున్న ఆశా కార్మికుల సమ్మె శిబిరాన్ని శనివారం ఆయన ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్మికుల పట్ల ప్రభుత్వం మొద్దు నిద్ర ను వీడి 13 రోజులు గా సమ్మె చేస్తున్న ఆశల పరిస్థితిని చూసి వెంటనే స్పందించాలన్నారు. పని గంటలతో సంబంధం లేకుండా ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని, పెర్మనెంట్ చేయాలని ఈఎస్ఐపిఎఫ్ ప్రమాద బీమా అమలు చేయాలని అన్ని రకాల సెలవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగి రాకపోతే ఈ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



న్యూ లాండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ సంఘీభావం

ఆశా కార్మికులకు న్యూ ల్యాండ్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ప్రతినిధులు శనివారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

ఆశాల వంటావార్పు

13వ రోజు సమ్మెలో భాగంగా ఆశా కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించి వచ్చిపోయే వారందరికీ తమ గోడును దీనంగా వెళ్ళబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీధర్ రావు, బి రవి, గోపాల్ రెడ్డి, హుస్సేన్, నాగరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..

ఆశాలను అడ్డుకున్న పోలీసులు

జిన్నారంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు విచ్చేసిన సందర్భంగా తమ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాని కోరుతూ అటువైపుగా వెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. తమ బాధలు ఎవరికి పట్టవా అంటూ ఆశా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఆశా వర్కర్ల బృందం నాగమణి కే మంజుల ఎం సువర్ణ, ఎం అరుణ, గిరిజ, అంజలి, జ్యోతి, కృష్ణవేణి, బుజ్జి, స్వప్న, మంజుల పాల్గొన్నారు.







రైతంటే అంత చులకనా..!

- పంచాయతీ పాలకవర్గంపై రైతు అగ్రహం
- విజ్ఞప్తి చేసి నాలుగు రోజులైనా పట్టించుకోవడంలేదని రైతు బైఠాయింపు
- ధ్వంసం చేసిన వరిపైరుతో జీపీ వద్ద రైతు బోనగిరి పరుశరాములు అందోళన
- నాలుగేకరాల వరిపైరును వరహాలు ధ్వంసం చేశాయని రైతు అవేదన

నవతెలంగాణ-బెజ్జంకి





రైతు సంక్షేమమే ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంటే..గత నాలుగు రోజులుగా వరహాలు స్వైర విహారం చేస్తూ వరిపైరును ధ్వంసం చేస్తున్నాయని నివారణ చర్యలు చేపట్టాలని పంచాయతీ పాలకవర్గం సభ్యులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని, ఆరుగాలం కష్టపడి పని చేసే రైతంటే మీకు అంత చులకనగా కనిపిస్తున్నారా అని మండల కేంద్రానికి చెందిన ఓ రైతు అగ్రహం వ్యక్తం చేశాడు. గ్రామంలోని వరహాలు ధ్వంసం చేసిన వరిపైరుతో రైతు బోనగిరి పరుశరాములు శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద బైఠాయించి అందోళన వ్యక్తం చేశాడు. గత కొద్దిరోజులుగా గ్రామంలోని వరహాలు స్వైర విహారం చేస్తూ వరిపైరును ధ్వంసం చేస్తున్నాయని పాలకవర్గం సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోకపోవడం వల్ల తన నాలుగేకరాల వరిపైరును ధ్వంసమైందని రైతు పరుశరాములు పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బందికి తనగోడును వెల్లడించాడు. ధ్వంసమైన వరిపైరును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తనకు న్యాయం చేయాలని రైతు విజ్ఞప్తి చేశాడు. గ్రామ పంచాయతీ వద్ద ధ్వంసమైన వరిపైరుతో అందోళన చేస్తున్న రైతు పరుశరాములును పలువురు గ్రామ రైతులు పరిశీలించి పంచాయతీ పాలకవర్గ సభ్యుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

శివకుమార్ వర్సెస్ ఎమ్మెల్యే మాణిక్ రావు

- మంత్రి హరీష్ రావు పర్యటనలో వాదులాట

నవతెలంగాణ-ఝరాసంగం





జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ మధ్య పరస్పర మాటల ఘర్షణ కొనసాగింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని ఎల్గోయి, బర్దిపూర్ మధ్యలో నిమ్జ్ ఏరియాలో రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలం దగ్గరకు పలువురు రాష్ట్ర చైర్మెన్‌లతో పాటు, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ శివకుమార్‌లు అక్కడికి చేరుకున్నారు. ఇంతలో శివకుమార్ వర్సెస్ ఎమ్మెల్యే మధ్య రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక అంశంతో ఇరువురి మధ్య వాదులాట కొనసాగింది. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌ను ఎమ్మెల్యే మాణిక్ రావు ఎంత బ్రతిమాలిన అలకతో మంత్రి రాకముందే వెళ్లిపోయారు. వీరిరువురి మధ్య జరిగిన వాదనలతో రాష్ట్ర చైర్మన్‌లతో పాటు అధికారులు సైతం నివ్వెరపోయారు.

ఆగిన గుండెను బ్రతికించిన యువకులు

నవతెలంగాణ-అక్కన్నపేట



ప్రస్తుత కాలంలో గుండెపోటుతో ఎంతోమంది మరణిస్తున్నారు. చిన్న నుంచి పెద్ద వరకు గుండెపోటు ఎవరికి వస్తుందో చెప్పడం కష్టంగా మారింది. ఇదే తరుణంలో అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ షరీఫ్‌కి గుండెపోటు వచ్చింది. శనివారం రాత్రి 7.30 నిమిషాలకు గుండెపోటు వచ్చింది. ఇదే టైంలో అంబులెన్స్‌కు వారి కుటుంబ సభ్యులు ఫోన్ చేశారు. 10 నిమిషాల సమయంలో వస్తామని చెప్పిన అంబులెన్స్ దాదాపు 40 నిమిషాలైనా రాలేదు. దీంతో షరీఫ్ చనిపోయాడని అందరూ ఏడుస్తున్నారు. దీంతో అక్కడే ఉన్న యువకులు షరీఫ్‌కు దాదాపు 30 నిమిషాలకు పైగా సిపిఆర్ చేయడంతో ఆ వ్యక్తి శ్వాస తీసుకోవడం ప్రారంభించారు. అయితే ఈ మధ్యకాలంలో పోలీసులు సిపిఆర్‌పై విపరీతమైన అవగాహన చేయడం వల్ల ప్రతి ఒక్క యువకునికి ఈ ప్రక్రియ అర్థం అయింది. దీనివల్లే షరీఫ్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే దాదాపు 40 నిమిషాలకు పైగా హుస్నాబాద్ నుంచి ఒక్క అంబులెన్స్ కూడా రాలేదు. ఎంతో అభివృద్ధి చెందిన హుస్నాబాద్ కనీసం 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న గౌరవెల్లి గ్రామానికి అంబులెన్స్ రాలేదంటే, మిగతా గ్రామాల పరిస్థితి ఏంటో అర్థం అవుతోంది. అభివృద్ధిలో ఉరకలు పెడుతున్న హుస్నాబాద్‌లో ఇలాంటి పరిస్థితులు ఎదురు కావడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితిని రాజకీయ నాయకులు అర్థం చేసుకోవాలని అక్కడి యువకులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై అంబులెన్స్ వ్యక్తులను 'నవతెలంగాణ' విలేఖరి ప్రశ్నించగా తాము ఖాళీగా లేమని , మరో మండలానికి సీరియస్ విషయమై వెళ్ళామని , అందుకే ఆలస్యమైందని సమాధానం ఇచ్చారు. ఎంతో అభివృద్ధి చెందిన హుస్నాబాద్‌లో కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా లేకపోవడంతో ప్రజలు పలు విధాలుగా ఆందోళన చెందుతున్నారు.

సెయింట్ పీటర్స్ పాఠశాలలో వ్యక్తిత్వ వికాస సదస్సు

నవతెలంగాణ-సంగారెడ్డి




సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సుకు ప్రముఖ సైకాలజిస్ట్, మార్గదర్శకులు డాక్టర్ సుధీర్ సంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి విద్యార్థులకు సమయం యొక్క విలువను, చదువు ప్రాధాన్యతను, తల్లిదండ్రుల, గురువుల గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని కలిగించారు. వారి బాధ్యతను గుర్తు చేస్తూ తన అనుభవాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించారు. విద్యార్థులు తమ బాధ్యతను గుర్తించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని గుర్తు చేశారు. సెయింట్ ఆంథోనిస్ గ్రూప్స్ విద్యాసంస్థల చైర్మన్ ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తమ బాధ్యతలను తెలుసుకుని భవిష్యత్తుకు మార్గదర్శకులు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ పాఠశాల కరస్పాండెంట్ రవి కుమార్ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గడపగడపకు మిషన్ భగీరథ శుద్ధ జలం

- మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

నవతెలంగాణ-అమీన్ పూర్



మున్సిపాలిటీ లోని గడపగడపకి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధ జలాన్ని అందిస్తున్నట్లు అమీన్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపాలిటీలోని ఏడవ వార్డు మారుతి హిల్స్ కాలనీలో ఇంటింటికి మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా గడపగడపకు తాగునీరు అందిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి కాలనీలో తాగునీటికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం నారాయణ, బిజీఎం చంద్రశేఖర్, ఏఈ అమిరుద్దీన్, నాయకులు శేఖర్, మైపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి ఆంజనేయులు పార్టీ కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే తొలి ప్రాధాన్యత

- దేశానికే కొత్త ఒరవడి తెలంగాణ భరోసా కేంద్రాలు
- భరోసా కేంద్రాలు, షీటీమ్స్ పనితీరుకు సుప్రీం కోర్టు కితాబు
- సంగారెడ్డిలో భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ అంజన్‌కుమార్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మహిళలు, పిల్లల భద్రతకే తొలి ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ పోలీస్ వ్యవస్థ పనిచేస్తుందని రాష్ట్ర డీజీపీ అంజన్‌కుమార్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్, భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మహిళలు, పిల్లల భద్రత కోసం అరవిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో ఒక ల్యాండ్‌మార్క్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రూ.2.45 కోట్ల వ్యయంతో 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్తగా భరోసా కేంద్రాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధించడం కోసం భరోసా కేంద్రాలు, ఫార్మా ఫౌండేషన్ కృషి చేయనున్నాయన్నారు. 2026లో స్థాపించబడిన భరోసా కేంద్రాల ద్వారా హింసకు గురైన మహిళలు, పిల్లలకు సమగ్ర మద్దతు, సహాయం అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తెలంగాణ అంతటా భరోసా కేంద్రాల నెట్‌వర్క్ నిర్వహిస్తుందన్నారు. చట్టపరమైన, మానసిక కౌన్సిలింగ్ పద్ధతులతో పాటు అనేక రకాల అత్యవసర, సాధారణ సేవలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



అత్యాచార బాధితులు, పోక్సో చట్టం కింద నమోదైన కేసులకు సంబంధించిన వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న భరోసా కేంద్రాలను రాష్ట్రంలో ఆరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణలో నెలొల్పిన భరోసా కేంద్రాలను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసి మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి సూచించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ భరోసా కేంద్రాలు దేశంలోనే కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ శిఖాగోయల్, కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రమణకుమార్, అరవిందో ఫార్మా ఎండీ నిత్యానందరెడ్డి, సీఎస్ఆర్‌హెడ్ సదానందరెడ్డి, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ పాల్గొన్నారు.

సమ్మె బాటలో మున్సిపల్ కార్మికులు

- దశలవారీ పోరాటాలకు పిలుపు
- సీఐటీయు జిల్లా కార్యదర్శి బస్వరాజ్

నవతెలంగాణ-మెదక్

మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నుంచి సమ్మె బాట పడుతున్నట్లు సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి బి. బస్వరాజ్ తెలిపారు. శనివారం మెదక్ పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి పురపాలక శాఖ మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీకి, మున్సిపల్ డైరెక్టర్ కు గత 14 రోజుల ముందుగానే సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. తప్పని పరిస్థితుల్లో తమ హక్కుల సాధన కోసం మున్సిపల్ కార్మికులు సమ్మె బాట చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే కార్మికులు సమ్మెలోకి వెళ్లేందుకు కారణమైందన్నారు. పర్మినెంట్ చేయడంలో, సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికులను పర్మినెంట్ చేసే వరకు ఈ పోరాటం తప్పదన్నారు. ఎంతో దయనీయ స్థితిలో ఉన్న మున్సిపల్ కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వం చాలీచాలని వేతనాలు ఇస్తుందన్నారు. తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పట్టణ ప్రజలకు చెత్త లేకుండా రోడ్లను పరిశుభ్రంగా చేసి ప్రజల ఆరోగ్యలను



కాపాడుతున్నామన్నారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనికి సాక్షాత్తు తెలంగాణ ముఖ్యమంత్రి నోటి నుంచి 'సఫాయి అన్నకు సలాం' అన్న మాటను మర్చిపోయారా అని గుర్తు చేశారు. తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడం లేదన్నారు. మొదటి పీఆర్సిలో ఉన్న బకాయిలు, నాలుగు నెలల ఏరియర్స్ కార్మికులకు రావాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గుర్తింపు కార్డులు కావాలన్నా, సబ్బులు, నూనెలు డ్రస్సులు, ఇవ్వాలన్నా పాలకవర్గం, చైర్ పర్సన్‌ల దృష్టికి, స్థానిక కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఇవ్వడం లేదన్నారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరించి, మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బులు ఉంటాయని, మున్సిపల్ కార్మికులకు రావాల్సిన బకాయిలు, కార్మికుల సంక్షేమం కోసం మాత్రం ఒక్క రూపాయి మున్సిపాలిటీ నిధుల నుండి ఖర్చు చేయడం లేదన్నారు. 10 సంవత్సరాలలో దాదాపు 20 మంది కార్మికులు చనిపోతే ఈపీఎఫ్, ఇయస్ఐ నుంచి కార్మికులకు వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కార్మికులందరికీ ప్రమాద భీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. నాగరాజు, గోపాల్, పద్మారావు, ప్రశాంత్, రాజశేఖర్, శంకర్, తదితరులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

లాటరీ తీశారు.. ఇండ్లు ఇవ్వడం మరిచారు

- కన్నీటి పర్యంతమైన బాధితులు
- మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి వినతిపత్రం

నవతెలంగాణ -గజ్వేల్

ముఖ్యమంత్రి నియోజకవర్గం గజ్వేల్ లో డబల్ బెడ్ రూమ్‌లు వచ్చిన భాదితులు శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్‌ను రాజమౌళి ని కలిసి తమకు 7నెలల క్రితం లాటరీ ద్వారా వచ్చిన డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని వినతి పత్రాన్ని చైర్మన్‌కు కమిషనర్‌కు అందజేశారు. ఎన్నో ఏళ్ళ నుండి కిరాయికి ఉంటున్నామని పిల్ల, పాపాలతో ఇంటి కిరాయి కట్టే పరిస్థితులలో లేమని, సొంతింటి కల ఎప్పుడు నెరవేరునని భాదితులు



కన్నీటి పర్యంతంతో చైర్మన్ రాజమౌళి కి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి సానుకూలంగా స్పందించి వచ్చిన వారందరికీ డబల్ బెడ్ రూమ్ లు తొందరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ , మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకుపోతున్నామని ఆయన అన్నారు.

తెలంగాణలో ఈసారి బీజేపీ ఖాతా కూడా తీయదు

- రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా ఖాయం
- జహీరాబాద్‌లో సమస్యల పరిష్కార బాధ్యత నాదే
- ఈసారి అవకాశం ఇస్తే సంగమేశ్వర ప్రాజెక్టు నీటిని సాగుకు అందిస్తాం
- మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఈసారి ఖాతా కూడా తీయదని మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని భాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నడ్డా వచ్చి రాష్ట్రంలో హంగు ఏర్పడుతుందని పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మతకల్లోహాలు దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని, అలాంటివారు తెలంగాణ రాష్ట్రంపై కన్ను వేయడం దురదృష్టకరమన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 50 సంవత్సరాలు కాంగ్రెస్ వారే పాలించారు. నాడు చేయలేనటువంటి నాయకులు నేడు ఏదో చేస్తామని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎవరైనా కాంగ్రెస్ వారు మీ వద్దకు వచ్చి మేము ఇది చేస్తామని ప్రగల్బాలు పలికితే వారిని ట్రూసర్లో కూర్చోబెట్టుకొని పక్కనే ఉన్న బీదర్‌లోకి తీసుకువెళ్లి అక్కడ విద్యుత్ సరఫరా ఉందా తాగునీరు సరఫరా అవుతుందా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అమలు అవుతున్నాయా పోయి విచారించాలని విజ్ఞప్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 88 సీట్లు గెలిచిన తమ పార్టీ వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలవడం ఖాయమన్నారు. తెలంగాణ గడ్డ కేసీఆర్ అడ్డగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో ఉన్నటువంటి కర్ణాటకలో రూ.600 పెన్షన్ ఇస్తున్న వారు ఇక్కడ వేలకు వేలు ఎలా ఇస్తారో ఒకసారి తెలపాలన్నారు. తాండాలన్నింటిని గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి తమ బాధ్యత అని, సమస్యలన్నింటికీ పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేస్తానన్నారు. వచ్చేది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అందులో కూడా తాను మంత్రిగా ఉంటానన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం జహీరాబాద్ నియోజకవర్గంలోని మోతీ మాత మందిరానికి కోటి రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. గతంలో గీతారెడ్డి ఏనాడు గిరిజనులకు కానీ మైనార్టీలకు కానీ ఇతర వర్గాలకు కానీ పట్టించుకున్న



దాఖలాలు లేవని విమర్శించారు. కనీసం తాగునీటిని కూడా సక్రమంగా సరఫరా చేయలేని దౌర్భాగ్య స్థితి మంత్రి గీతారెడ్డిదని విమర్శించారు. గత సంవత్సరాలలో జహీరాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి గతంలో జరిగిన అభివృద్ధికి బేరీజు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీర శైవ లింగాయత్‌ల విజ్ఞప్తి మేరకు కోటి రూపాయలు ఖర్చు చేసి జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమం కోసం కనీసం ఒక్క రెసిడెన్షియల్ హాస్టల్ ను కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. టి ఎస్ ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ విజ్ఞప్తి మేరకు మైనారిటీలకు ఐదెకరాల స్మశాన వాటిక కోసం స్థలం, ఈద్గా ప్రహరీ గోడ చుట్టూ షట్టర్ల నిర్మాణానికి కావాల్సినన్ని నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తక్షణమే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. జహీరాబాద్ నియోజకవర్గం లో 175 కోట్లతో చేపట్టినటువంటి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. చరిత్రలో నిలిచే విధంగా 666 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్‌లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి మీరు కూడా సహకరించిన వారవుతారని విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు మాణిక్యరావు అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తారన్నారు. వారికి అవకాశం పార్టీ కల్పించింది కనుక భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టి ఎస్ ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం, ఎమ్మెల్యే మాణిక్ రావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రేవరీస్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, కలెక్టర్ డాక్టర్ శరత్ ,జడ్పీ చైర్మన్ మంజు శ్రీరెడ్డి ,జాయింట్ కలెక్టర్ రాధాబాయి, ఆర్డిఓ వెంక రెడ్డి ,డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, నాయకులు మహంకాళి శుభాష్ గుప్తా ,బాబి, వైద్యనాథ్ ,షేక్ ఫరీద్, శ్రీకాంత్ రెడ్డి లతోపాటు నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పిటిసిలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్దుడు మృతి

నవతెలంగాణ-బెజ్జంకి : రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్దుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం గాగీల్లపూర్ గ్రామానికి దర్శనం రామదాసు(65)తన ద్విచక్ర వాహనంపై అక్టోబర్ 3న గాగీల్లపూర్ నుంచి రాజీవ్ రహదారిపై బెజ్జంకి క్రాసింగ్ వె9ళ్తున్న క్రమంలో కరీంనగర్ నుంచి ద్విచక్ర వాహనంపై హైదరబాద్ వైపు వెళ్తున్న అబ్దుల్ సాజీద్ తన వాహనాన్ని అజాగ్రత్తగా నడుపుతూ రామదాస్ ద్విచక్ర వాహనాన్ని డీకొట్టాడు. దీంతో బాధితుడి తలకు తీవ్ర గాయాలవ్వగా మేరుగైన చికిత్స కోసం 108 లో కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరింత మేరుగైన చికిత్స కోసం బాధితుడిని హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుడు దర్శనం చంద్రయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన షేకాపూర్ గ్రామస్తులు

నవతెలంగాణ జహీరాబాద్ : షేకా పుర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ,కోఆర్డినేటర్ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ధనరాజ్,దినకర్, ఆకేష్, శేఖర్,సంతోష్, బాల్‌రాజ్, దీపక్,నితిన్, నవీన్, శ్రీనివాస్ ఇంకా ఇతర పార్టీ సభలు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అశోక్ గారు, శుక్లవర్ధన్ రెడ్డి గారు, నవీన్ కుమార్, ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 కోట్లు మంజూరు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్ : నారాయణఖేడ్ నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు, మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావును ఒప్పించి నియోజక వర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు ఎస్‌డీఎఫ్ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా రూ.10 కోట్లు మంజూరు చేసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖేడ్ నియోజకవర్గ అన్ని గ్రామాలను అభివృద్ధి పరుచుటకు మా ప్రభుత్వం అన్ని విధాలా చేశానన్నారు. నియోజక వర్గాన్ని ఇప్పటికే రూ.4000 కోట్లు వెచ్చించి అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకున్నామన్నారు. నారాయణఖేడ్‌కు నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

6829 మందికి బతుకమ్మ చీరలు

నవతెలంగాణ- జోగిపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అందోల్ జోగిపేట మున్సిపాలిటీకి 6829 చీరలు పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డీలర్ షాప్‌ల వారీగా లబ్ధిదారులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, వైస్ చైర్మన్ ప్రవీణ్ ,కౌన్సిలర్ లు పైతర గారి దుర్గేష్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, వెంకటేశం, ఆఫీస్ స్టాఫ్,టీఎంసీ మెప్మా ఆర్పీ లు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆన్లైన్లో డి.యస్.సి ఉచిత కోచింగ్

నవతెలంగాణ-సంగారెడ్డి : డి.యస్.సి (టిఆర్) కోసం సన్నద్ధమవుతున్న మెదక్ సంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ అభ్యర్థులకు ఆన్లైన్లో ఉచితంగా టి.యస్.బి.సి.స్టడీ సర్కిల్ నుండి యాప్ సహాయంతో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.జగదీశ్ ఒక ప్రకటనలో తెలిపారు. డి.యస్.సి (టీఆర్టి) కి కావల్సిన అర్హత గల బి.సి., ఎస్.సి., ఎస్.టి. ఓ.సి., ఉపాధ్యాయ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అని అన్నారు.అర్హతగల ఉపాధ్యాయ అభ్యర్థులు టి.యస్.బి.సి.స్టడీ సర్కిల్ ఆఫీస్, ఓల్డ్ డి.ఆర్.డి.ఎ ఆఫీస్, బైపాస్ రోడ్డు, సంగారెడ్డి నందు నేరుగా ఆఫ్లైన్లో ఈనెల 8 నుండి 12 వరకు దరఖాస్తు చేసుకోగలరు అని అన్నారు. మరిన్ని వివరాలకు 08455-277015 నెంబరును సంప్రదించగలరు.

పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్‌ల పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. సంగారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ పట్నం రవితేజ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా పట్నం రవితేజ మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామ ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంభించామన్నారు. ఫసల్వాది గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్‌లతో పాటు విద్యార్థులకు బెల్టు, టైలకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా ఉపాధ్యాయులకు రూ.20 వేలు అందజేశామనానరు. కంది, కొండాపూర్ , సదాశివపేట మండలాల్లో సోమవారం నుండి నోటుబుక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం మిగతా రాష్ట్రంలో లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంకే యువసేన నాయకులు మధురాజ్, శ్రీ వర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు మెరుగైన వైద్యం

- టీఎస్ హెచ్ డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్



నవతెలంగాణ- సంగారెడ్డి

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని టీఎస్ హెచ్ డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో కొండాపూర్ చర్ల గోపులరం గ్రామానికి చెందిన అంజా గౌడ్ చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయడానికి కృషి చేసిన చింతా ప్రభాకర్ కు లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ సీడీసీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, కొండాపూర్ పార్టీ అధ్యక్షులు విఠల్, సర్పంచ్ ప్రకాష్, ఉప సర్పంచ్ రాములు, సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్ పాల్గొన్నారు.

మధ్యాహ్నా భోజన కార్మికులపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

- సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్



నవతెలంగాణ- జోగిపేట

మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తొమ్మిది రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగం గా శనివారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ మాట్లాడుతూ మధ్యాహ్నా భోజన కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటుందన్నారు. తక్షణమే చర్చలు జరపాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి పేద కార్మికులను ఆదుకోవాలన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. వంటశాలలు ఏర్పాటు చేసి కాటన్ దుస్తులు అందించాలన్నారు. అనంతరం ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన యూనియన్ నాయకులు సావిత్రి, లక్ష్మి, చంద్రమ్మ, మరియమ్మ పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

- త్రిష దామోదర్



నవతెలంగాణ- పుల్కల్

ఈసారి అవకాశం ఇస్తే ఆందోల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని త్రిష దామోదర్ అన్నారు. పల్లె పల్లెకు మీ ఇంటి ఆడపడుచు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె పలు గ్రామాలు పర్యటించారు. గ్రామ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్లుగా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. దామోదర రాజనర్సింహ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే విద్య, వైద్యం, ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు జిల్లాలో ఎక్కడి లేనివిధంగా సుల్తాన్పూర్ గ్రామ శివారులో జేఎన్టీయూ కళాశాల, పాలిటెక్నిక్ గురుకుల పాఠశాల వంటి అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్, పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శివంపేట గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పల్లవి జయరాం రెడ్డి పాల్గొన్నారు.

మేగా జాబ్ మేళాలో 200 మంది ఎంపిక



నవతెలంగాణ- జహీరాబాద్

బీబీ పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, డెక్కన్ బ్లాస్టర్ డైరెక్ట్ మన్నన్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం జహీరాబాద్ లోని షెట్కర్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలో 70 కంపెనీలు పాల్గొనగా 200 మందికి అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాణిక్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ మాట్లాడుతూ బీబీ పాటిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించారన్నారు. ఇండస్ట్రీస్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బెవరేజ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ పాల్గొన్నారు. జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు అక్కడికక్కడ స్పాట్ ఆఫర్ లెటర్‌లను అందజేసారు.

1.23 లక్ష మంది విద్యార్థులకు 'సీఎం అల్పాహారం'

- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ- జోగిపేట

ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి చదువుతున్న 1.23 లక్షల మంది విద్యార్థులకు సీఎం అల్పాహారాన్ని అందించనున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం అల్పాహారాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డించడంతో పాటు నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధను చూపాలన్నారు. దసరా పండగా తర్వాత జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పహారం ప్రారంభమవుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నాణ్యమైన పోషక విలువలు కలిగిన అల్పాహారాన్ని అందించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అల్పాహారంపై ఎస్ఎంఎస్ కమిటీలు సమావేశాలను నిర్వహించి అవగాహనను కల్పించాలన్నారు. అల్పాహార భోజన విషయంలో ఉపాధ్యాయులు సమయపాలన తప్పని సరిగా పాటించి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయా లన్నారు. అనంతరం పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎ.మాణయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు డీఈవోను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు నరోత్తమ్, సంఘం నాయకులు మంజ్యా నాయక్, మౌలానా, శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన శ్రీకాంత్ రెడ్డిని అరెస్టు చేయాలి

- దేశద్రోహం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి: వట్‌పల్లి మండలం ఉసిరికేపల్లి గ్రామంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన అగ్రకుల దురహంకారి ముంగే శ్రీకాంత్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి దేశద్రోహం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం అంటే దేశాన్ని అవమానించినట్టే అవుతుందన్నారు. దేశాన్ని అవ మానించిన దుర్మార్గులను దేశద్రోహులుగా గుర్తించి వారిని కఠినంగా శిక్షిం చాలన్నారు. ప్రపంచమంతా అంబేద్కర్‌ను కీర్తిస్తుంటే భారతదేశంలో కొందరు దు ర్మార్గులు మనువాదం ముసుగులో మహనీయుడు అంబేద్కర్ ను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యుడు మీద ఉమ్మేస్తే తిరిగి వారి మీదనే పడుతుందనే విషయం అగ్రకుల దురాంహాకారులు గ్రహించాలన్నారు. ముంగే శ్రీకాంత్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. దేశద్రోహం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇటువంటి ఘటన లు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ-వట్‌పల్లి: అంబేద్కర్ విగ్రహం మీద మూత్ర విసర్జన చేసి అవమానించిన సంఘటన వట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉసిరిక పల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకోవడంతో దళిత సంఘాలు భగ్గుమన్నాయి. అంబేద్కర్ విగ్రహం మీద మూత్ర విసర్జన చేసిన అగ్రవర్ణ కులానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి దళిత జాతి మీద ఉన్న అక్రోషముతో అహంకారంతో దళితులంటే చిన్న చూపుగా భావించి మాల కించపరిచే విధంగా అంబేద్కర్ విగ్రహం మీద మూత్ర విచార్జన చేసి అవమానించిన వ్యక్తిపై అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో అల్లాదుర్గం జహీరాబాద్ రహదారి వట్పల్లి చౌరస్తాలో ధర్నా నిర్వహించిరాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడం వల్లనే నేడు బీసీ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ల పుణ్యము లభించడంతోనే ఆర్థిక సమానత్వము లభించిందన్నారు. ధర్నస్థలానికి చేరుకొనిన పోలీసులు ఆందోళన చేపట్టిన దళిత సంఘాల నాయకులతో అంబేద్కర్ విగ్రహం మీద మూత్ర విసర్జన చేసిన వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకుంటామని త్వరలోనే అతని పట్టుకొని అరెస్టు చేస్తామని దళిత సంఘాల నాయకులకు హామీనివ్వడంతో ఆందోళన విరమించారు. 24 గంటల్లోగా అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. అనంతరము అగ్రవర్ణ కుల వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి పై ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన దళితులతో పాటు ప్రజా సంఘాల నాయకులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన దళిత సంఘాల నాయకులు మోహన్. విద్యాసాగర్. అనిల్. ప్రకాశం. జనార్ధన్. తదితరులు పాల్గొన్నారు.





అన్నా అంటే .. నేనున్నానంటున్న రవిశంకర్

- మంచితనానికి మారుపేరు
- నేడు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక
- అల్మాయిపేటలో సభకు ఏర్పాట్లు





నవతెలంగాణ- జోగిపేట

అన్నా అంటే... నేనున్నానంటూ ముందుకు వచ్చే కొంతమంది వ్యక్తుల్లో రవిశంకర్ ఒకరిని చెప్పవచ్చు. అందోల్ మండలం అల్మాయిపేట గ్రామ సర్పంచ్ బాలమణి రవిశంకర్ గత రెండు పర్యాయలుగా సర్పంచ్ గా ఎన్నికవుతూ వస్తున్నారు. దీనికి కారణం తన గ్రామంలో ఏ ఒక్కరికి సహాయం కావాలన్నా ... తనకు తోచిన విధంగా సహాయం చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటున్నాడు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉంటూ గ్రామాన్ని కాంగ్రెస్ కంచుకోటగా కాపాడుకుంటూ వస్తున్నారు. గత పది సంవత్సరాలుగా గ్రామంలో తన సేవలను అందిస్తూ గుర్తింపును తెచ్చుకున్నారు. అధికారంలో లేకపోయినప్పటికీని గ్రామంలో అన్ని పార్టీల వారితో కలుపుగోలుగా ఉంటూ అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు వెళ్తున్నారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, యువకుడు రాజన్న ఆహ్వానం మేరకు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ తీరు కు ఆకర్షితులై ఆదివారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఆయనతోపాటు గ్రామానికి చెందిన పలువురు పార్టీలో చేరుతున్నారు. గ్రామంలో బహిరంగ సభను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులతో కలిసి ధనవంతు కృషి చేస్తానని రవిశంకర్ నవతెలంగాణకు తెలిపారు.

సమస్య పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ముట్టడి

- 24 గంటల ఆశ వర్కర్ల నిరాహార దీక్ష ప్రారంభం
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రగతి భవన్‌ను ముట్టిడిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి హెచ్చరించారు. శనివారం సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న ఆశాల సమ్మె పోరులో భాగంగా 24 గంటల నిరవధిక దీక్షల్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బంగారు తెలంగాణ అని చెప్పే ప్రభుత్వం ఆశా వర్కర్లను పర్మినెంట్ ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం సరైందికాదన్నారు. ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వం ఆశాల సమ్మె పట్ల కాలయాపన చేయకుండా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబురావు, ఆశ వర్కర్ల జిల్లా నాయకులు వరలక్ష్మి, వీరమని, శారద, అనిత, అమృతమ్మ, విజేతా, దీవెన, ప్రమీల, జ్యోతి, సునీత, సబిత, అరుణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అభివృద్ధికి హ్యాట్రిక్ అందించండి



నవతెలంగాణ- జిన్నారం

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల శ్రేయస్సు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న కేసిఆర్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయం అందించాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మై మహిపాల్ రెడ్డి కోరారు. జిన్నారం మండల కేంద్రంలో శనివారం ఒక కోటి 40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను ఎమ్మెల్యే జీఎంఆర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి సర్పంచ్ అంతి రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్, నీలం సంజీవ బృందంతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా నూతన మత్స్యశాఖ భవనం ప్రారంభోత్సవం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన సబ్ సెంటర్ శంకుస్థాపన, విశ్వకర్మ సంఘం నూతన భవనం మహిళా సమైక్య భవనం, గ్రంథాలయ ప్రహరీ గోడ ప్రారంభోత్సవం నరిగూడ ఎస్సీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే బృందానికి నిర్వాహకులు ప్రజలు జేజేలు పలుకుతూ ఘనస్వాగతంతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా నిరుపేదల వివాహాల కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ రంగంలో విప్లవత్మక మార్పులకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు.

ర్యాలీలో ఉత్సాహం చూపిన యువత

జిన్నారంలో శనివారం చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్ని వర్గాలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ, ప్రత్యేక జీపు పైన ఊరేగింపు, గజమాలతో ఘనస్వాగతాలు జిన్నారం వెంకటేశం గౌడ్ బృందం ఆధ్వర్యంలో సర్పంచ్ భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంత రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ, జిన్నారం పిహెచ్సి డాక్టర్ కోమల తారక్, మాజీ సర్పంచ్ జనార్దన్ గౌడ్, కోదండ రామాలయం చైర్మన్ భోజిరెడ్డి, నరసింహారెడ్డి, జిన్నారం గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు నాయకోటి రాజేష్ , టిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్రావు, పాలకవర్గ సభ్యులు ముదిరాజ్, ఎస్సీ, డ్వాక్రా, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆశలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వినతి





నవతెలంగాణ - గుమ్మడిదల

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు వెంటనే అమలు చేయాలని శనివారం గుమ్మడిదల మండల కేంద్రంలో పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆశా వర్కర్లు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు పోతరాజు అంజమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆశ వర్కర్ల పాత్ర కీలకమని ప్రజా ప్రతినిధులు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కరోనా పాండమిక్ సిచువేషన్ లో ఆశా వర్కర్లుగా తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి ప్రజల శ్రేయస్సు ముఖ్యమని పనిచేసిన ఆశల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ పుణ్యమా, మరియ, మంజుల, సునీత, సరిత, మంజుల, మంగమ్మ, నవనీత, శిరీష, సుహాసిని, జ్యోతి, నస్రిన్ బేగం, నాగమణి, లావణ్య, రాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్యం డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ముందు 13వ రోజులుగా సమ్మె ఆశాలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం రూ.18 వేలివ్వాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. సమ్మె ప్రారంభించి 13 రోజులు అవుతున్నందున ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ చిరంజీవి, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు పవిత్ర, లక్ష్మి , ఎలిషా, శారద విట్టా బాయ్, శ్యామల రేష్మ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

బిడేకన్నేను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా: మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ- జహీరాబాద్

బిడెకన్నెను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం ఝరాసంగం మండలంలోనీ నిమ్జ్ లోనీ హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్‌లో రాష్ట్ర ఆర్థికమంత్రి హరీశ్ రావు శనివారం చేరుకున్నారు. ఫోర్ లైన్ రోడ్డు పనులను ప్రారంభించారు. కేతకి సంగమేశ్వర ఆలయంలో ప్రతేక పూజలు చేసారు. అనంతరం బిడేకన్నె గ్రామంలో 96 మంది లబ్ధిదారులకు 143 ఎకరాల 39 గుంటల లావుణి పట్టా భూములను పంపిణీ చేసారు. 1.26కోట్ల రూపాయల వ్యయం తో ప్రత్యేక ప్రాజెక్ట్ లో 154మంది రైతులకు పంపు సెట్లు, బోర్ వెల్ పనులను ప్రారంభించారు. బిడేకన్నేను దత్తత తీసుకున్నానని, కమ్యూనిటీ హాల్, కుల సంఘాలకు భవనాలు మంజూరి చేస్తానని చెప్పారు. సేంద్రియ వ్యవసాయం చేయడం పట్ల గ్రామస్తులను అభినందించారు. బిఆర్ఎస్ ను ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ కళ్ళబోలి మాటలు నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, రాష్ట్ర చైర్మన్లు వై. నరోత్తం, ఎండి తన్విర్, బిక్షపతి, మాజీ చైర్మన్ దేవిప్రసాద్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, బొగ్గుల సంగమేష్, డిపిఆర్‌ఓ విజయ లక్ష్మి, ఆర్డీఓ వెంకరెడ్డి, డీఎస్పీ రఘు, సిఐ నోముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్,తదితరులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం గుమ్మడిదల మండల పరిధిలోని రామిరెడ్డి బావి, కానుకుంట, మంబాపూర్, గుమ్మడిదల దోమడుగు, తదితర గ్రామాలలో సుమారు రెండు కోట్ల నిధులతో వివిధ సంఘాల భవనాలు సీసీ రోడ్లు మైనార్టీలకు కాంపౌండ్ వాల్స్, పలు గ్రామాలలో ముదిరాజ్ సంఘాల భవనాల నిర్మాణా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజలలో ఒకరిగా మెదులుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నానన్నారు. కానుకుంట గ్రామంలో కాంగ్రెస్ బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు శ్యామల దామోదర్ రెడ్డి, బేకు నీలమ్మ, కంచర్ల శ్రీనివాస్ చిమ్ముల నరసింహారెడ్డి రాజశేఖర్ ఎంపీటీసీలు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్, నాయకులు ఎం నరేందర్ రెడ్డి, ఇందుల సురేందర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి , ఆయా శాఖల అధికారులు ఆయా గ్రామాల వార్డు సభ్యులు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మంత్రి పర్యటనలో నిరసన తెలిపిన ఆశా వర్కర్లు



నవతెలంగాణ- జహీరాబాద్: న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పర్యటన సంద ర్భంగా ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. శనివారం మంత్రి హరీశ్‌రావు జహీరాబాద్‌లో పర్యటించారు. మంత్రికి వినతి పత్రం ఇచ్చేందుకు ఆశాలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. మంత్రిని కలుస్తామని వెళ్తిన ఆశాలను పోలీసులు దౌర్జన్యంగా అడ్డుకోవడంతో ఆశా వర్కర్లకు పోలీసులకు తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆనంతరం వారు కోర్టు నుండి స్టేడియం లోపలికి వచ్చే మార్గంలో బైఠాయించారు.

నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం పలు గ్రామాల్లో ఎస్డిఎఫ్ ఎంజీఎన్ఆర్ఈజీఎన్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల పనుల్ని ప్రారంభించారు. ర్యాలమడుగులో రూ.10 లక్షలు, మాణిక్ నాయక్ తండ రూ.15 లక్షలు, గడ్డ తండా రూ.15 లక్షలు, నెమలిమెట్ రూ.30 లక్షలు, జగన్నాథ్ పూర్ రూ.20 లక్షలు, సత్యగామ రూ.30 లక్షలు, జుక్కల్ కు రూ.20 లక్షలు, అనంతసాగర్ రూ.30 లక్షలు సిటిజన్ కేంద్రం కు రూ.7 లక్షల రూ.50 వేలు సైన్స్ ల్యాబ్ కు రూ.10 లక్షలు నిధులు కేటాయించి పనుల్ని పూర్తి చేసి ప్రారంభించారు. అన్ని గ్రామాలలో బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పథంలో నారాయణఖేడ్ దూసుకుపోతుందని అన్నారు. 60 సంవత్సరాల నుంచి ఏ అభివృద్ధి జరగలేదని నేను వచ్చిన నుండి అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలోఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ తనయుడు రమేశ్ చౌహాన్, జెడ్పీటీసీ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్, ఖేడ్ బీఆర్ఎస్ అధ్యక్ష్యులు పరమేశ్వర్, పంచాయతీ రాజ్ డి ఈ ప్రసాద్ గ్రామస్థులు, ఎంపిడిఓ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరి

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరి అయినట్లు ప్రొసీడింగ్ రావడం జరిగిందని, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు తెలిపారు. మండల కేంద్రంలోని కొత్త బస్టాప్, భగత్ సింగ్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్చ, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాల నుండి నిజాంపేట మండల ప్రజల ఆకాంక్ష నేటితో నెరవేరింది అన్నారు. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పిహెచ్సి కేంద్రం మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, ఉప సర్పంచ్ బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం,, ఎంపీటీసీ బాల్రెడ్డి, వెంకటస్వామి గౌడ్, నందిగామ ఉప సర్పంచ్ రాజం, ఎంపీటీసీ సురేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, బీఆర్ఎస్ నాయకులు బజార్ తిరుమల గౌడ్, లక్ష్మీ నరసింహులు, రాజగోపాల్ రాములు గౌడ్, సంఘ స్వామి, శ్రీనివాస్ గౌడ్, ఎల్లం, దాసు, నాయిని మహేష్, ఎల్లం యాదవ్ , తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-వెల్దుర్తి



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకొని బలన్మరణం చెందినట్లు ఏఎస్ఐ వాసు రామ్ తెలిపారు. శనివారం మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామానికి చెందిన బాలగోని శంకర్ గౌడ్‌కు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. అతను కూలి చేసుకొని జీవనోపాధి పొందుతున్నారు. అతని పెద్ద కుమారుడు బాలగోని వినోద్ (24) గత కొన్ని రోజుల క్రితం పెట్రోల్ పంపులో పనిచేసి, పని మానివేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. పని లేక కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక పెళ్లి చేసుకుందామని అనుకున్న క్రమంలో ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉండడంతో చేసేదేమీ లేక మనస్థాపానికి గుర్రై ఈనెల ఐదున ఉదయం ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిపోయాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని గురించి వెతుకుతున్న క్రమంలో హస్తాల పూర్ గ్రామ శివారులో అడవిలోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి బాలగోని శంకర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ వాసు రామ్ తెలిపారు.

సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే బలపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

- రాష్ట్రంలో వ్యవసాయానికే పెద్ద పీట
- జెడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా బలపడిందని రాష్ట్రంలో రైతు సంక్షేమంతో పాటు వ్యవసాయానికి పెద్ద పీట వేసినట్టు మెదక్ జెడ్పి చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మనోహరాబాద్ మండలంలోని వెంకటాపూర్ అగ్రహారంలో నూతనంగా నిర్మాణాలు చేపట్టిన సుమారు 94 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ భవనం మహిళా సమైక్య భవనం అంగన్వాడి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులలో నియోజకవర్గంలో సుమారు రూ.1000 కోట్ల వ్యయంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే ఇప్పటివరకు ఇల్లు లేని నిరుపేదల కోసం పదివేల మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లను అందజేసినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా అర్హులైన వారు ఉంటే వారికి రెండో విడతలో ఇవ్వనున్నట్టు తెలిపారు. సీఎం చొరవ వల్లే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి పాటుపడుతున్నట్టు తెలిపారు. అలాగే బీసీ వర్గాల అభ్యున్నతి కోసం బీసీ బంధు అందజేయడంతో పాటు నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధును అందించేందుకు ముఖ్యమంత్రితో చర్చిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ద్వారా రూ.10 లక్షలను అందించనున్నట్టు వారు తెలిపారు. నీటి వనరులు ఎక్కువగా ఉన్నాయని, రైతుల్లో ఆలోచన విధానం మారాలన్నారు. సీఎం కేసీఆర్ వల్లనే అభివృద్ధి జరుగుతుందని అలాంటి నాయకుడికి తిరిగి భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక ఆంజనేయులు, ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, మిషన్ భగీరథ డి ఈ శ్రీనివాస్ ,ఎంపీడీవో యాదగిరి రెడ్డి



పంచాయతీ రాజ్ ఏ ఈ మధు ,యకులు పురం రవి ముదిరాజ్ ,మండల వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వరి ముదిరాజ్, ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు శ్రీశైలం యాదవ్, అశోక్ ముదిరాజ్, రాధిక కిషోర్ యాదవ్, సుశీల కృష్ణయ్య యాదవ్, మల్లికార్జున్ గౌడ్, స్వప్న స్వామి ముదిరాజ్, లక్ష్మి జానగిరి యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు నీలగిరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు కుమార్ గౌడ్, శ్రీశైలం యాదవ్, యాదమ్మ పోచయ్య, గ్రామ కార్యదర్శి సునంద రాణి తో పాటు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృత్రిమ గర్భాధారణ చికిత్సలు సద్వినియోగం చేసుకోవాలి

- వెటర్నరీ డాక్టర్ రేఖ రసజ్ఞ

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల వ్యాప్తంగా ఉచిత కృత్రిమ గర్భాధారణ చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని వెటర్నరీ డాక్టర్ రేఖా రసజ్ఞ అన్నారు. శనివారం మండల పరిధిలో చేరిలా గ్రామంలో సర్పంచ్ ఆముద భాగ్యమ్మ ఉప సర్పంచ్ సల్ల సత్యనారాయణ హాజరై పాడి గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణ మందులను తాగించారు. 30 పాడి గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. ఆరు గేదెలకు కృత్రిమ గర్భధారణ చేయడం జరిగిందని వెటర్నరీ డాక్టర్ రేఖ రసజ్ఞ అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పాడి పశువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఫజల్, వేణుగోపాల్, సూపర్వైజర్ సత్యనారాయణ, వెంకట్, పరమేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాలు సంపాదించిన పలువురికి సన్మానం

నవతెలంగాణ-వెల్దుర్తి



పోలీస్ ఉద్యోగాల నియమకాల్లో ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాలకు చెందిన ఆరుగురు యువకులు ఒక యువతి పోలీస్ ఉద్యోగాలు సాధించడం తమ గ్రామాలకు గర్వకారణంగా ఉందని మాజీ ఏఎంసి కోదండ కృష్ణ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పోలీసు ఉద్యోగాలు సాధించిన మండల కేంద్రానికి చెందిన జగ్గ నవీన్ గౌడ్, జగ్గ మధు గౌడ్, తన్నీరు విష్ణు మండల పరిధిలో ఉన్న ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన యూసుపోద్దిన్, అదే గ్రామానికి చెందిన అన్నపూర్ణలను జెడ్పిటిసి రమేష్ గౌడ్, శివంపేట ఎంపీపీ హరికృష్ణ, బొరాస మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డిలు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అనంతరం పోలీసు ఉద్యోగాలు సాధించిన వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు వ్యవసాయ రంగంలో అలుపెరుగని పోరాటం చేస్తూ తాము ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి వెన్నుదన్నుగా నిలిచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బాలికల ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి, విద్య బోధన తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని డీఈవో ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు సుదర్శన మూర్తి, ప్రవీణ్, సిఆర్పి నరసింహ చారి, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

- యువత నాయకులు మంచి శ్రీరామ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి నిరుపేదకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని పార్టీ యువత నాయకులు మంచి శ్రీరామ్ పేర్కొన్నారు. శనివారం మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన గోసు. మంగకు మంజూరైనా రూ.4.3,500 ల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేసుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడేవారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్ల.కృష్ణ, గోసు.సత్యనారాయణ, యేశం.రాములు, చెంది.అర్జున్, తిగుల్లా.శ్రీనివాస్, బొరంపేట. కృష్ణ, మాంచి.రమేష్, మంచి.కుమార్, బుర్రి.నగేష్ చెంది. సత్యనారాయణ, గోసు.రవీందర్, చపల.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

తపాల శాఖలో జీవిత బీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలి

- సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ డి శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



తపాలా శాఖలో జీవిత బీమా పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ డి శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 9 నుంచి 13 వరకు జాతీయ తపాలా వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం పెద్ద శంకరంపేటలో తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలసీల గురించి పలువురికి వివరించారు. తపాల శాఖలో ఆర్పిఎల్ఐ, పి ఎల్ ఐ, ఆర్ డి పి ఎఫ్ సుకన్య సమృద్ధి యోజన, తదితర స్కీములు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా జీవిత బీమా పాలసీలను చేయించుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ ఎంతగానో లబ్ది పొందుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎం రఘు మండల బిపిఎంలు మానయ్య విజయ్ కుమార్ గంగారం రాఘవేందర్ బీరప్ప తుకారం తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్‌కు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



నవతెలంగాణ-వెల్దుర్తి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే మహా పాదయాత్ర విజయవంతం చేసేందుకు శనివారం మాసాయిపేట మండలం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉషన్న గల్ల మురళి మాదిగ కొమ్ము శేఖర్ మాదిగ, సర్గాల పరశురాములు, మాదిగ సామ్యూల్ మాదిగ సుధాకర్, మాదిగ కాళ్ళ కంటి సత్యనారాయణ, మాదిగ సత్యం, మాదిగ కిచిగారి యాదగిరి, మాదిగ తదితరులు అలంపూర్‌లో జరిగే కృష్ణ మాదిగ పాదయాత్రను విజయవంతం చేయడానికి తరలి వెళుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రాన్ని దోచుకు తిన్నారు

- ఎస్సీ, బీసి బందులు ఇవ్వక పోతే ఇళ్ల ముందు బైటాయిస్తాం
- అందరితో కలిసి పోరాడుతాం
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు





నవతెలంగాణ-పాపన్నపేట

బీఆర్ఎస్ అగ్రనాయకులు దోచుకున్న రూ.లక్షల కోట్లు ఎవడబ్బ సొమ్మని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రశ్నించారు. శనివారం లక్ష్మీ నగర్ లో జరిగిన పాపన్నపేట మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అగ్రనాయకులు రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని ఆరోపించారు. అమలు చేయ సాధ్యం కాని హామీలిస్తు, ప్రజలను మభ్యపెడుతు పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. బీసి దళిత బంధు అందరికి ఇవ్వక పోతే బీఆర్ఎస్ నాయకులు ఇళ్ల ముందు వారిని ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. తాను తన కొడుకు రోహిత్ మైనంపల్లి సర్వీస్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా సేవలందిస్తే కొంత మంది ఎక్కడ చేశారని అనడానికి సిగ్గుండాలన్నారు. తమను గుండాలని ఓ మంత్రి చేస్తున్న విమర్శలకు అతన్ని గద్దె దించిన తర్వాత అతని పేరు చెప్పి, బుద్ధి చెపుతామన్నారు. తాము ఈ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్రలో కూడా ప్రాణాలకు లెక్క చేయకుండా కోవిడ్ సమయంలో సేవలు అందించామన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా, అన్ని పార్టీల ప్రజలతో కలిసి పని చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అభిమానులను తన గుండెల్లో పెట్టుకొని అక్కున చేర్చుకుంటానని. వారి కోసం ప్రాణాలిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ యువ నాయకులు ఎంఎస్ఎస్ఓ చైర్మన్ రోహిత్ మాట్లాడుతు తన సోషల్ సర్వీస్ కార్యక్రమాల ద్వారా మెదక్ నియోజక వర్గాన్ని 20 యేళ్ళు ముందుకు తీసుకెళ్తానన్నారు. తాను నోటి మాటలతో చెప్పనని, చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. సిద్దిపేట, గజ్వేల్‌కు ధీటుగా మెదక్‌ను తయారు చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంత మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిషన్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ వీనెస్ సభ్యులు సుప్రభాత్ రావు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, పాల్గొన్నారు.

ముదిరాజ్ ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలి

- ముదిరాజులను విస్మరించే పార్టీలను భూస్థాపితం చేస్తాం
- రంగయ్య పల్లి సర్పంచ్ కర్రె నాగభూషణం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

అత్యధిక ఓట్లు కలిగిన ముదిరాజులను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని చట్ట సభల్లో ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించడం లేదని ముదిరాజులను విస్మరించే పార్టీలను భూస్థాపితం చేస్తామని రంగయ్యపల్లి సర్పంచ్ కర్రె నాగభూషణం, మేడ్చల్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ ముదిరాజ్‌లు హెచ్చరించారు. శనివారం మండలంలోని రంగాయిపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న చలో ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. చట్టసభల్లో అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్



పార్టీ లను వారు డిమాండ్ చేశారు అత్యధిక ఓట్లు గల ముదురాజులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని రాజకీయాల్లో చట్టసభల్లో అవకాశాలు కల్పించడం లేదని మండిపడ్డారు అసెంబ్లీ సీట్లు ఎంపీ సీట్లు కేటాయించి ముదిరాజుల రాజకీయ అభివృద్ధికి సహకరించాలని వారు డిమాండ్ చేశారు. పేరు కు రాజులమే తప్ప అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్నామని మండిపడ్డారు రానున్న ఎన్నికల్లో రాజకీయంగా పెద్దపీట వేయకుంటే ఆ పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు అత్యధిక స్థానాల్లో ముదిరాజులను నిలబెట్టి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రానున్న కాలంలో ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది చట్టసభల్లో మెజారిటీ సభ్యులు ఉండే విధంగా ముదిరాజ్ కులస్తులు ఏకతాటిపైకి వచ్చి రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని అన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

- తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకల శ్రీహరి రావు



నవతెలంగాణ-నర్సాపూర్

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయారంగానికి అనుసంధానం చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకల శ్రీహరి రావు అన్నారు. శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో గల జల హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు నిర్ణయించిన కనిష్ట మద్దతు ధర లాభసాటిగా ఉండాలని పంటల బీమా ప్రీమియం మొత్తం కేంద్ర ప్రభుత్వమే చెల్లించి పంట నష్టం జరిగినప్పుడు పంట నష్టపరిహారం చెల్లించాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు 30 రోజుల్లోపు పంట నష్ట పరిహారం చెల్లించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా రైతులు ఉన్నారన్నారు. దేశ సంపదలో సగం రైతుల అభివృద్ధికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చే పార్టీలకే వచ్చే ఎన్నికల్లో రైతులు ఓటు వేయాలని సూచించారు. అనంతరం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యాద గౌడ్, కోశాధికారి మాచునూరి శ్రీశైలం యాదవ్, సహాయ కార్యదర్శి అంతం గారి వెంకటేశం, జిల్లా అధ్యక్షులు మైసయ్య యాదవ్, ఉపాధ్యక్షులు సారా శ్యాం సుందర్, మానయ్య, కృష్ణ, మల్లేశం, వడ్ల సుధాకర్ చారి, మంగంపేట నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లకుర్మలను అమాయకులను చేసి ఆడుకుంటుండ్రు

- వచ్చే ఎన్నికలలో యాదవుల సత్తా చూపిస్తాం
- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్
- కలెక్టరేట్ ఎదుట గొల్ల కుర్మల ఆందోళన
- అదనపు కలెక్టర్ రమేష్ కువినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మెదక్: తెలంగాణ ప్రభుత్వం గొల్ల కుర్మలను అమాయకులను చేసి ఆడుకుంటుందని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ విమర్శించారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన యాదవులు ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. మురళియాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కుర్మలకు సబ్సిడీపై గొర్రెలను అందజేస్తామని చెప్పి డిడిలు కట్టించుకొని పిచ్చోళ్ళను చేసి తిప్పుకుంటున్నారని మండిపడ్డారు. లబ్ధిదారుని వాటా కింద డబ్బులు చెల్లించిన గొల్ల కుర్మలకు నెలలో గొర్రెలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం డబ్బులు కట్టి ఏండ్లు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆరోపించారు. గొల్ల కుర్మలు అధిక వడ్డీకి అప్పులు చేసి, బంగారం కుదువ పెట్టి డీడీ కట్టారని



తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల యూనిట్లు అందించక పోవడం దుర్మార్గమన్నారు. గతంలో ముసలి గొర్రెలు, చచ్చిపోయే పిల్లలను లబ్ధిదారులకు అందజేశారని తెలిపారు. 21 గొర్రెలకు బదులు 15 గొర్రెలను మాత్రమే ఇచ్చారని అసహనం వ్యక్తం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా నాణ్యమైన గొర్రెలు అందించాలని డిమాండ్ చేశారు. గొర్రెల యూనిట్లు ఇవ్వడానికి సమయం లేకపోతే బిసి బంధు, దళిత బంధు మాదిరిగా గొల్ల కుర్మలకు నగదు బదిలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బు రూపంలో ఇస్తే ఆవులు, గొర్రెలు, మేకలు వంటివి తీసుకొని సాదుకుంటారని తెలిపారు. గొల్ల కుర్మలను బీఆర్ఎస్ ఓట్ల కోసమే వాడుకుంటుందని, గొల్ల కుర్మలను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో తమ సత్తా ఎందో చూపించి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్, రాంచరణ్ యాదవ్, మహేష్ యాదవ్, భూపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ప్రొసిడింగ్ పత్రాలు అందజేత

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గృహలక్ష్మి సంబంధించి 9 మంది లబ్ధిదారులకు మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు ఆధ్వర్యంలో ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సొంత స్థలం ఉన్నవారికి రూ.3 లక్షలు అందజేస్తున్నామన్నారు. నస్కల్, నిజాంపేట, నందిగామ, జడ్చెరువు, నగరం, గ్రామాలలో గృహలక్ష్మికి ఎంపికైన లబ్ధిదారులకు ఇంటింటికి తిరుగుతూ ప్రొసిడింగ్ పత్రాలను అందజేశామన్నారు. మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి మండల ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్ చారి గ్రామ సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరిరెడ్డి, ఉపసర్పంచ్ బాబు, బిఆర్ఎస్ నాయకులు మావురం రాజు, వై వెంకటేశం, లక్ష్మీ నర్సింలు, రంజిత్ గౌడ్, సిద్ధరాం రెడ్డి, రెడ్డి శెట్టి రవీందర్, గరుగుల సుధాకర్, నాయిని మహేష్, తాడెం మల్లేశం, శేఖర్,బండారి ఎల్లం, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





మన ఊరు మనబడి పనులు ప్రారంభం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా అదనపు గదులకు నిర్మాణం కొరకై రూ.86 లక్షల రూపాయలు మంజూరు కాగా శనివారం మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు ఆధ్వర్యంలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష, ఎంపీటీసీ లహరి రెడ్డి, ఉప సర్పంచ్ బాబు, ఇరిగేషన్ డిఇ శ్రీధర్, ఏఈ కుశాల్, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ చైర్మన్ బాగులు, నందిగామ ఎంపిటిసి సురేష్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,మావురంరాజు, లక్ష్మీ నరసింహులు, పంజా మహేందర్, ఉపాధ్యాయులు వినోద్, స్వామి, నర్సింలు, అరుణ, శ్వేత, పావని, పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే తెలంగాణా అభివృద్ధి

- సీఎం కేసీఆర్ జూటా మాటలు నమ్మొద్దు
- బీజేపీ నియోజకవర్గ ప్రవాసి ఈశ్వర్ సింగ్ ఠాగూర్



నవతెలంగాణ- మెదక్

కేంద్రం నిధులతోనే తెలంగాణా అభివృద్ధి సాధ్యమైందని, సీఎం కేసీఆర్ జూటా మాటలు నమ్మొద్దని బీజేపీ మెదక్ నియోజకవర్గ ప్రవాసి ఈశ్వర్ సింగ్ ఠాగూర్, జిల్లా ఇంఛార్జి మల్లారెడ్డిలు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన నిధులపై మెదక్ టీఎన్జీఓ భవన్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి, నిధుల వివరాలతో కూడిన బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రజాకార్ల పాలన కొనసాగుతుందన్నారు. తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రంలో అమలుచేసిన సంక్షేమ పథకాల గూర్చి ఇంటింటికీ తెలియజేయాలన్నారు. తెలంగాణకు కేంద్రం ఒక్క పైసా ఇవ్వలేదని తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతీ బిజెపి నాయకుడి పై ఉందన్నారు. రాష్ట్రాల పన్నుల వాటాను పది శాతంకు మోడీ పెంచారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 1.60 వేల కోట్లు పన్నుల రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. జీఎస్టీ పరిహారం కింద ఇప్పటి వరకు తెలంగాణకు రూ. 15,329 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్రం తెలంగాణాకు సహకారం చేయడం లేదని కేసీఆర్ మోసపూరిత మాటలు చెప్తున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ మాట్లాడే మాటలన్నీ జూట మాటలని, మంత్రులు హరీశ్ రావ్, కేటీఆర్‌లు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని మోడీ సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. కేంద్ర నిధులతో రాష్ట్ర సర్కార్ డబ్బా కొట్టుకుంటుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో అత్యధిక శాతం నిధులు కేంద్రానివే అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు (దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు నడుస్తుందే కేంద్రం నిధులతో అనే విషయాన్ని మర్చిపోయారన్నారు. అబద్దాలతో ప్రజలను మోసం చేసేందుకు బీఆర్ఎస్ మరోసారి సిద్ధమవుతుందన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత బీజేపీ క్యాడర్ పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్ రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధులు నందా రెడ్డి, శ్రీనివాస్, నిజాంపేట జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్లాల విజయ్, సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రఘువీరా రెడ్డి, వాల్దాస్ మల్లేష్, పార్లమెంట్ ఇంఛార్జి రామ్మోహన్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆవుల రాజిరెడ్డికి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

- మెదక్ జిల్లాలోని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
- మాసాయిపేట ఎంపీటీసీ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

గత ఆరు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో నర్సాపూర్ నియోజకవర్గంలో పతనావస్థకు చేరుతున్న క్రమంలో ఒంటి చేత్తో కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాలపైన వేసుకొని కాపాడిన ఘనత ఆవుల రాజిరెడ్డి అని ఎంపీటీసీ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మాసాయిపేట మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవులు అనుభవించి అనతి కాలంలోనే కాంగ్రెస్ పార్టీని కాలదన్ని బీఆర్ఎస్ పార్టీలో చేరి నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఆశించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆనాడు నుండి నేటి వరకు నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కలియ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గడపగడపకు తిరుగుతూ పార్టీ పడిపోకుండా కాపాడిన ఘనత ఆవుల రాజిరెడ్డికే దక్కిందన్నారు. అందుకు అధిష్టాన వర్గం నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఆవుల రాజిరెడ్డి కేటాయించాలన్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ కు ఓట్లు వేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి నాగరాజుతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

9న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి

- సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్

నవతెలంగాణ-వెల్దుర్తి

సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఈ నెల తొమ్మిదవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ల ముట్టడికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వెల్దుర్తి మండల రైతు సంఘం అధ్యక్షుడు గౌరీ తో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థుల పరిస్థితి దారుణంగా మారిందని మెదక్ జిల్లాలో అన్ని వసతి గృహాలు శిథిలావ్యవస్థకు



చేరుకున్నాయన్నారు. వాటికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో హాస్టల్ వార్డెన్ పరిస్థితి ఒక్క వార్డెన్ మూడు హాస్టల్లో ఇన్చార్జిలుగా పనిచేస్తున్నారన్నారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందరం లేదని పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జర్ విడుదల చేయాలని పెరిగిన ధరలు అనుగుణంగా విద్యార్థులకు వచ్చే కాస్మోటిక్ ఛార్జీ చాలు పెంచాలని అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని ఆయన డిమాండ్. చేశారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ఈ నెల తొమ్మిదో తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ముట్టడి ఉంటుందని అన్నారు. మెదక్ జిల్లాలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి విద్యార్థులు భారీ ఎత్తున తరలిరావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు రాజు మాధవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు అజ్గర్ కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా గజ్వేల్‌లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయడం లేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ ను పట్టించుకోవడంలేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో పేదలకు న్యాయం జరగటం లేదని ఆయన పేర్కొన్నారు. 2014లో గజ్వేల్ కు ఐదువేల ఇండ్లు ఇస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి చేతులు దులిపేసుకున్నారన్నారు. ఇటీవల లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ వారికి కూడా ఇవ్వడం లేదన్నారు. పట్టణంలో అద్దెలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు భారీగా తరలి రావాలి



నవతెలంగాణ-చేర్యాల

నేడు సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు ముదిరాజులందరూ భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ భవన్ ఆవరణలో ముదిరాజుల ఆత్మగౌరవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ పిలిస్తే కాదు తెలిస్తే రావాలని, మన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు మనమంటే ఏంటో చూపించాలన్నారు.

మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం

- ఏసిపి యం. రమేష్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గజ్వేల్ ఏసిపి యం. రమేష్ అన్నారు. శనివారం గజ్వేల్ ఏసీపీ ఆఫీస్‌లో మైనర్ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం ఎడ్యుకేషన్ హబ్ వద్ద గత కొన్ని రోజుల నుంచి మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేస్తున్నారని దృష్టికి వచ్చిందన్నారు. గజ్వేల్ డివిజన్ షీ టీమ్ సిబ్బందితో నిఘా ఉంచగా 11 మంది మైనర్లు డ్రైవింగ్ చేస్తూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా త్రిబుల్ రైడింగ్‌తో వచ్చిన వారిని పట్టుకున్నారన్నారు. పిల్లల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. పిల్లలను ఎంతో గారాబంగా పెంచుకుంటామని, చిన్నచిన్న పనులకు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబమంతా బాధపడుతుందని తెలిపారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చిన యజమానులు, తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పిల్లలకు అవసరం ఉన్నా లేకున్నా ఆడంబరాల కొరకు వాహనాలు ఇప్పిస్తున్న కుటుంబ సభ్యులను హెచ్చరించమన్నారు. అదే సందర్భంలో తమ పిల్లల ప్రాణాల విలువను గుర్తించగలిగితే చాలా వరకు ప్రమాదాలను నివారించగలుగుతామని తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ మధ్యకాలంలో మోటార్ సైకిల్‌పై వెళ్ళుచూ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలు ఎక్కడికి వెళుతున్నారని గమనించాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ షీ టీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్ సాధన కోసం ఉద్యమాలు చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

- వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి
- తెలుగుదేశం నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని గత ఐదు సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు,రాస్తారోకోలు, నిరసన దీక్షలు చేపట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని టీడీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 27వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని,లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు. ఈ దీక్షలకు రెడ్డి జేఏసీ సంఘం జిల్లా అధ్యక్షులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, గాలిరెడ్డిలు సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్న వారిలో టిడిపి చేర్యాల మండల అధ్యక్షుడు కుర్రారం బాల్ నర్సయ్య, కొమురవెల్లి మండల అధ్యక్షుడు పబ్బోజు రాములు చారి, మద్దూరు మండల అధ్యక్షుడు నారదాసు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రాజుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముదిరాజుల హక్కుల కోసం పోరాడాలి

- నేడే ముదిరాజుల ఆత్మగౌరవ సభ
- మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి

నవతెలంగాణ- కొమురవెల్లి

ముదిరాజుల హక్కుల కోసం పోరాటం కొనసాగించాల్సిన సమయం ఆసన్నమైందని మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి అన్నారు. శనివారం ముదిరాజుల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్, కరపత్రాలను ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గొల్లపల్లి కిష్టయ్యతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలన్నారు. నేడు సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో సాయంత్రం 3 గంటలకు నిర్వహించే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ముదిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా పిలవాల్సిన పనిలేదని తెలిస్తేనే ప్రతి ముదిరాజు బిడ్డ తరలిరావాలన్నారు. చట్టసభల్లో ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ముదిరాజులకు ఒక్క సీటు కేటాయించలేదని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తేలు శ్రీనివాస్, సార్ల కిష్టయ్య, ఉప సర్పంచ్ అన్న బోయిన సురేష్, బచ్చలి శ్రీశైలం, నీళ్ల బిక్షపతి, మల్లం బాలయ్య దండు నర్సింలు, పాశం చంద్రయ్య, రమేష్, తేలు పెద్దులు, ఎల్ల ప్రవీణ్ ,యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఆశాల సమ్మెపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం సరి కాదు



నవతెలంగాణ-తొగుట

ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం కృషి చేస్తున్న ఆశాల సమస్యలపై ప్రభుత్వం స్పందించక పోవడం సరి కాదని ఆశా కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని తహసీల్దార్ కార్యాల యం వద్ద ఆశాలు చేస్తున్న సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తి సమచారం సేకరించి పై అధికారులకు అందిస్తు వారి ఆరోగ్య సమస్యలను అధికారులకు తెలియజేస్తున్నామన్నారు. ప్రజలకు,వైద్య అధికారులకు మధ్య మేము ఎన్నో విషయాలు, సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఆశాల పరిధిలో తిరిగి రోజు రోజు ఉన్న పరి స్థితిని పై అధికారులకు అందిస్తూ ఏన్నో సేవలంది స్తున్న ప్రభుత్వం మాపై కఠినంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు స్వేచ్ఛ,లావణ్య,కవిత, పుష్పలత, జ్యోతి,లక్ష్మీ,శ్వేతా, స్వరూప,నవీన తదితరులు ఉన్నారు.

క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన సర్పంచ్ మంజుల



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ పంచాయితి కార్యాలయంలో శనివారం సర్పంచ్ ముంజ మంజుల శ్రీనివాస్‌గౌడ్ చేతులమీదుగా యువకులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసీఆర్ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గ్రామీణ యువతి యువకులు క్రీడలలో పట్టు సాధించాలనే ఉద్దేశ్యంతో గ్రామపంచాయితీలకు క్రీడా సామాగ్రిని అందించినట్లు తెలిపారు. యువత క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడమల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు చిగురు వెంకటరెడ్డి, జాలిగాం రమేష్, పోలు శ్రీనివాస్, ఎడమల రమ్యరాజు, యువకులు ముంజ శ్రీరామ్‌గౌడ్, ఎసీరెడ్డి సాయిగణేష్, చిగురు రఘువర్ధన్‌రెడ్డి, రాంచరణ్‌రెడ్డి, జాలిగం గణేష్, తదితరులు ఉన్నారు.

దుబ్బాక నియోజకవర్గ యువతకు హెల్మెట్ల పంపిణీ

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దౌల్తాబాద్

క్యాంపు కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ అప్లై చేసి లర్నింగ్ తీసుకున్న యువతి, యువకులకు మాట ఇచ్చిన ప్రకారం మెదక్ పార్లమెంటు సభ్యులు, దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందుప్రియల్ గ్రామంలో హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున వికలాంగుడైన కొండల్ రెడ్డి అనే యువకుడికి ద్విచక్ర వాహనం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్, ఎంపీటీసీ మల్లేశం, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, దౌల్తాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంభగ యాదగిరి సోషల్ మీడియా అధ్యక్షులు గుంటి బాలకృష్ణ, వీరమ్మ శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు: మద్దూరు మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు సర్పంచ్ జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, సిడిఎఫ్ నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు, సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోప్ప కనకమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్, పిఏసిఎస్ డైరెక్టర్ కాటం బాలయ్య, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, నాయకులు ఎఫ్ఎం షౌకత్ అలీ, పిడిశెట్టి గౌరీషా, పిడిశెట్టి రాజు, పిట్టల నరేష్, బోయిని పవన్ కుమార్, పరమేశ్వర్, సతీష్, చిలుక బాబు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామి పరిరక్షణకు దేశ వ్యాప్తంగా ఉద్యమం

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

కోట్లాది మంది కూలీల ఆకలి తీరుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హమి పథకాన్ని ఎత్తివేసెందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి నరేగా సంఘర్ష్ మోర్చా అధ్వర్యంలో ఉపాధి హమి పరిరక్షణకు బిజెపి హఠావో...నరేగా బచావో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. శనివారం దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్‌లో విలేఖరుల శంకర్ మాట్లాడుతూ ఈ నెల 3,4,5 తేదిలలో డిల్లీలో ఉపాధి హమి పథకం, ఆహర భద్రత పై జాతీయ సదస్సు నిర్వహించామని తెలిపారు. ఈ సదస్సులో తీసుకున్న తీర్మానాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉపాధి హమి పథకానికి కేంద్రం బడ్జెట్ లో నిధులను తగ్గించడంతో కూలీలకు పని దొరకడం లేదన్నారు. చేసిన పనికి 15 రోజులలో వేతనాలు చెల్లించకుండా చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నారు. రోజుకు రెండు సార్లు ఆన్‌లైన్ హజరు పేరుతో అమలు చెస్తున్న నేషనల్ మోబైల్ మానిటరింగ్ సిస్టంను ఉపసంహారించుకొవాలన్నారు. పని కల్పించని కూలీలకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాలకు ఉపాధి హమి కార్డులు వున్నాయని, ఇందులో 1,1144 కోట్ల మంది కూలీలు వున్నారన్నారు. 35.28 యాక్టివ్ కుటుంబాలు కాగా 60.77. లక్షల మంది యాక్టివ్ కూలీలు వున్నారన్నారు..ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి చట్టానికి విరుద్ధంగా 32479 కుటుంబాల జాబ్ కార్డులను తొలగించారు.మొత్తం తెలంగాణ లో కేంద్ర ప్రభుత్వం 5. లక్షల జాబ్ కార్డు లను హక్కు దారులకు సమాచారం ఇవ్వకుండా నే తొలగించారు.రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 14790 కుటుంబాలకుమాత్రమే 100 రోజులు పని దినాలు కల్పించగా ఎస్సీ లకు 3179,ఎస్టీ లకు4257,మహిళలకు కేవలం 7354 వంద రోజుల పని దినాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ముల్ నివాస్ సంఘ్ కేంద్ర కమిటి సభ్యులు డాక్టర్ కుమార్ ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబాషి సంజివ్ ,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ,నర్సింలు, రమేష్ లు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహానికి ఆశ వర్కర్ల వినతిపత్రం

- దుబ్బాకలో 13వ రోజుకు చేరుకున్న సమ్మె
- ర్యాలీగా తరలివెళ్లి ఆశల నిరసన



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కరోనా సమయంలో ఆశ వర్కర్లతో సేవలు చేయించుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి నేడు వారు రోడ్లపై సమ్మె చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని, న్యాయబద్ధంగా వారు చేస్తున్న డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చే బాధ్యత ఎంతైన ఉందని సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి. భాస్కర్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా పట్టణంలోని ర్యాలీ నిర్వహించి చాకలి ఐలమ్మ విగ్రహానికి వినతిపత్రం అందించారు.అనంతరం సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. పేరుగుతున్న ధరలకు అనుగుణంగా పిక్స్ డ్ వేతన%శీ% రూ.18000 ఇవ్వాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ , పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఆశలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్లు భాగ్యలక్ష్మి,శ్యామల, మంజుల, శారద, అనిత, బాబాయ్, చంద్రకళ, నాగరాణి, వసుంధర పాల్గొన్నారు.

మత్స్య సంపద కోసం ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-వర్గల్

గత ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. సీఎం కేసీఆర్ మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని, ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్నారని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం వర్గల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. మత్స్య సంపద వృద్ధి చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వారి పిల్లలను కూడా బాగా చదువించుకోవాలన్నారు. వర్ష కాలంలోనే కాకుండా ఎండా కాలంలో కూడా నీరు వచ్చేలా ఓటీలు పెట్టి నీరు ఇవ్వడం ద్వారా చెరువులు, కాలువల్లో ఎల్లప్పుడూ నీరు ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేసి మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మత్స్యకారులకు ప్రభుత్వం ఎంతగానో చేయూతనిస్తోందన్నారు. అలాగే గిర్మపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాలమల్లు యాదవ్, ఎంపీపీ లత రమేష్, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు నాగేష్, పసుల లింగం అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుప్పలుగా పడివున్న కోతుల మృతదేహాలు



నవతెలంగాణ-జగదేవపూర్

కోతుల మృతదేహాలు కుప్పలుగా పడి ఉన్న సంఘటన జగదేవపూర్ మండలం పరిధిలోని మునిగడప గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఉదయం పొలాల వద్దకు వెళ్ళే రైతులు గమనించి గ్రామస్తులు సమాచారం అందించడంతో స్థానిక సర్పంచ్ బాల్ లక్ష్మీ ఐలయ్య స్థానిక పోలీసులకు, వెటర్నరీ వైద్యులకు సమాచారాన్ని అందించారు. అక్కడికి చేరుకున్న వెటర్నరీ వైద్యులు రాకేష్ మాట్లాడుతూ మునిగడప గ్రామంలో గల భారత్ పెట్రోల్ పంపు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు కోతులను ఉద్దేశపూర్వకంగా కోతులను చంపి వాహనంలో తరలించి ఇక్కడ వదిలి వెళ్లినట్లు తెలిపారు. వాటికి పోస్టుమార్టం నిర్వహించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు నమూనాలు పంపినట్లు తెలిపారు. విద్యుత్ షాక్ వల్ల గాని లేదా విషమిచ్చిగాని చంపి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. వెటర్నరీ సిబ్బంది పోస్టు మార్టంలో పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

గృహలక్ష్మితో పేద బడుగు బలహీన వర్గాలకు చేయూత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గృహలక్ష్మి పథకంతో పేద బడుగు బలహీన వర్గాల వారు సొంతింటి కలను నిజం చేసుకున్నారని 3,4,వార్డు కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్, పంబాల అర్చన శివకుమార్‌లు అన్నారు. శనివారం వార్డుకు మంజూరైన గృహలక్ష్మి పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలలు నిజం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. సొంతిల్లు తట్టుకోలేక ఆర్థిక భారంతో కిరాయిలు ఉంటున్న ప్రతి ఒక్కరికి గృహలక్ష్మితో లబ్ది చేకూరుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో ఉదార స్వభావంతో గృహలక్ష్మి అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు. సామాన్య వ్యక్తి ప్రస్తుత కాలంలో ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని గమనించి ఈ పథకాన్ని అమల్లోకి తేవడం సీఎం కేసీఆర్ కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాదుళ్ల ఎల్లేషం, కుర్రె మహేందర్ రెడ్డి, శ్రీరాం మల్లేశం, గుండు మల్లేశం,కాటు కళ్యాణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ముగింపు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మంత్రి హరీష్ రావు చొరవతో సిద్దిపేట నియోజకవర్గంలో సుమారు 26 గ్రామాలలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం రెండవ బ్యాచ్ శిక్షణ శనివారంతో ముగిసింది. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల, మిట్టపల్లి గ్రామాలలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఎం చంద్రం, శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాజశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి చొరవతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కేంద్రాలు మహిళలకు ఎంతగానో ఉపయోగ పడతాయని వీటిని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు త్వరలోనే కుట్టు మిషన్లను పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు తన్నీరు రేణుక శ్రీనివాస్, వంగ లక్ష్మి, ట్రైనర్స్ లావణ్య, వాణి మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగుల కోసం ఉచిత ఆన్లైన్ శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నడపబడుతున్న బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డీఎస్సీ (ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం) ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలంగాణ రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి రెడ్డి తెలిపినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సరోజా తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులందరూ ఈ నెల 13 లోపు సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్లో నేరుగా వచ్చి తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. స్టడీ సర్కిల్ సమన్వయకర్త చల్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు ఎస్ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, బిఈడి, టిటిసి, క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ కార్డు, టెట్, డీఎస్సీ అప్లై చేసిన దరఖాస్తు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలను బీసీ స్టడీ సర్కిల్లో ఈ నెల 13 లోగా అందించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08457-224941, 9966673095 ఆఫీస్ వేళల్లో సంప్రదించాలని సూచించారు.

ముదిరాజులకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలి

- బోయిని కృష్ణ ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్: ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ముదిరాజ్ సంఘం పాములపర్తి గ్రామాధ్యక్షులు బోయిని కృష్ణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ నేడు హైదరాబాదులో పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే ముదిరాజుల అత్మ గౌరవ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొని ముదిరాజులు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప చట్టసభల్లో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించడం లేదన్నారు. రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం ఎనిమిది అసెంబ్లీ స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు ముదిరాజులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ - డీ నుండి బీసీ - ఏ లో చేర్చి, ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. నామినేటెడ్ పదవులలో ముదిరాజులకు సముచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులు ఏకమైతేనే రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నారు. భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణం మూడు కోట్ల యాభై లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ , మంత్రి తన్నీరు హరీష్ రావులకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అన్ని హంగులతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రానికి మోడల్‌గా ఉందన్నారు. సబ్బండ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు.

ఇందూరులో వన్డే వర్క్ షాప్

- లైవ్ యువర్ డ్రీమ్స్ పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్: ఇందూరులో వన్డే వర్క్ షాప్ లైవ్ యువర్ డ్రీమ్స్‌పై శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు మాట్లాడుతూ ఈ అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగితే వారికి భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లైవ్ యువర్ డ్రీమ్స్ ముఖ్య ఉద్దేశం స్వీయ ప్రేరణ యొక్క ప్రాముఖ్యత తనను తాను అర్థం చేసుకోవడం మానసిక ఆరోగ్యాన్ని అర్థం చేసుకోవడం కలలను కనడం కలలను సహకారం చేసుకోవడం లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. లక్ష్యాలు ఎంత స్పష్టంగా ఉంటే వాటిని సాధించడంలో అంత విజయవంతం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వ యూనిఫ్ వ్యవస్థాపకుడు, గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ టి ఎన్ ఆచార్య వెంకట్ పి ఆర్ ఓ రఘు హెచ్ ఓ డి పాండురంగం హెచ్ ఎస్ మహేష్ మంగమ్మ, రఘు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం


- సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి

నవతెలంగాణ-తొగుట: ఆకస్మిక మరణానికి గురైన మండలంలోని వర్దరాజ్ పల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వంగాల సంతోష్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం వర్దరాజ్ పల్లి లో గ్రామానికి చెందిన సంతోష్ రెడ్డి మృత దేహానికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్యలతో కలిసి నివాళి అర్పించారు. వారి కుటుంబీకులకు ఓదార్చారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ చత్రి రాజ వ్య,నాయకులు శ్రీనివాస్,కనకయ్య,శ్రీనివాస్ రెడ్డి, బింరెడ్డి యాదిరెడ్డి,బైరా గౌడ్, పులిరాజు, రఘుపతి రెడ్డి, జనార్దన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, లక్ష్మణ్, రమేశ్, కనకయ్య ఉన్నారు.

దళిత నేత ఇమానియాల్‌ను పరామర్శించిన డిబిఎఫ్ నేత శంకర్

నవతెలంగాణ-దౌల్తాబాద్: మండలం గోడుగుపల్లికి చెందిన సినియర్ దళిత నాయ కుడు ఇమానియాల్‌ను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పరామర్శించారు. ఇటీవల ఇమానియాల్ చిన్న కుమారుడు విద్యాసాగర్ మరణించిన విషయం తెలుసుకొని శనివారం డిబిఎఫ్, రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్ నేతలు శంకర్,డాక్టర్ కుమార్,దాసరి ఎగొండ స్వామి,దుబాషి సంజీవ్,బ్యాగరి వేణు,నాంపల్లి, నర్సింలు, రమేష్ తదితరులు గొడుగుపల్లిలో ఇమానియాల్‌ను పరామర్శించి తన కొడుకు విద్యాసాగర్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

ఉత్తమ కండక్టర్‌గా వి.శ్రీనివాస్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విధి నిర్వహణలో కార్యదీక్ష అంకితభావంతో ఉత్తమ ప్రతిభ కనబరిచి జోనల్ లెవెల్‌లో నెంబర్ వన్‌గా వచ్చిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో కండక్టర్ వి.శ్రీనివాస్ ను ఆర్టీసి ఎండీ సజ్జనార్ సన్మానించారు. శనివారం ఆయనను ప్రశంసా పత్రం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధి గూర్చి కష్టపడి సంస్థను లాభాల బాటలో తేవాలన్నారు. ప్రతి కండక్టర్, డ్రైవర్లు కష్టపడి ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు. డిపో మేనేజర్ సురేఖ మాట్లాడుతూ జోనల్ లెవల్ లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో నుండి వి. శ్రీనివాస్ నెంబర్ వన్ గా రావడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు అంకిత భావం తో పని చేసి డిపో ని నెంబర్ వన్ స్థానంకు తీసుకురావాలని కోరారు.

నిరుపేద వధువు వివాహానికి మేము సైతం

నవతెలంగాణ-దౌల్తాబాద్: నిరుపేద వధువు వివాహానికి మేము సైతం అండగా నిలుస్తామని దుబ్బాక నియోజకవర్గ కో ఆప్షన్ సభ్యులు జిల్లా కో ఆప్షన్ సయ్యద్ రహీముద్దీన తొగుట కో ఆప్షన్ కలిలుద్దీన దౌల్తాబాద్ కోఆప్షన్ హైమద్ రాయపోల్ కో ఆప్షన్ పర్వేజ్ అహ్మద్ దుబ్బాక కో ఆప్షన్ ఇస్మాయిల్ దుబ్బాక మున్సిపల్ కోఆప్షన్ ఆసిఫ్ ఖాన్ మిరుదొడ్డి కో ఆప్షన్ హైమద్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో నిరుపేద ముస్లిం వధువు వివాహానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామానికి చెందిన దూదేకుల హమీద్ కూతురు సానియా బేగం వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని, వీరిది పూట పూటకు కాయకష్టం చేసుకుని బతుకులు వెళ్లదీస్తున్నారని అనారు. ఆర్థిక స్తోమత లేక పెళ్లి చేయలేకపోయారని తమ వంతు సహకారంగా 1.5 క్వింటాళ్ల బియ్యం, రూ.20 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఇంకా మానవతావాదులు ఎవరైనా నిరుపేద యువతీ వివాహానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజిత రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేందర్, షబ్బీర్, సలీం బాబా, వర్ష రాములు పాల్గొన్నారు.

పదిలో శత శాతం ఫలితాలు సాధించాలి

- ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

వచ్చే పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం నంగునూరు మండలం నర్మెట కేజీబీవీలో మండల విద్యా అధికారి తగిరెడ్డి దేశీరెడ్డి అధ్యక్షతన మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండేటట్లుగా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఏ విద్యార్థి వెనుక పడకుండా చూడాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ప్రభాకర్ రావు,ప్రధానోపాధ్యాయులు అక్కెనపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్,కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మ సీఆర్పీ లు పెంటయ్య, అశోక్,రేణుక తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం గృహలక్ష్మి పథకం



నవతెలంగాణ- గజ్వేల్

పేదలకు వరం గృహలక్ష్మి పథకమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 19వ వార్డులో గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన పత్రాలను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇంటి వసతులు ఉండాలని భావిస్తూ గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. పేదల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో ప్రతి పేదవారికి గృహలక్ష్మి అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు, పార్టీ నాయకులు నవాజ్, మహిళా అధ్యక్షురాలు అనసూయ, సంధ్య హైదర్, ఐలయ్య, రాజు, నరేష్, అంజయ్య, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన ఆశా వర్కర్ల సమ్మె

- సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం
- సీఐటీయు జిల్లా కోశాధికారి జి. భాస్కర్



నవతెలంగాణ-మిర్‌దొడ్డి

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు ఇస్తున్న పారితోషకం రూ.18000 అందించాలని సీఐటీయు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ అన్నారు. శనివారం నాటికి ఆశ వర్కర్ల సమ్మె 13 రోజుకుందన్నారు. ఆశ వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ప్రమాద బీమాతోపాటు హెల్త్‌కార్డును అందించి, ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశలతో అదనంగా పనులు చేయిస్తూ వారిపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను పరిష్కారం చేయడంతో పాటు పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, కవిత, బాలమని, మాలతి, మమత, షైమీమ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

11న రెవెన్యూ డివిజన్ బందును విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ ఈ నెల 11న నిర్వహించే చేర్యాల ప్రాంత సంపూర్ణ బందును విజయవంతం చేయాలని జేఏసీ కో- కన్వీనర్ పుర్మ ఆగంరెడ్డి పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో చేర్యాల ప్రాంత సంపూర్ణ బంధు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం చేర్యాల ప్రాంత ప్రజలు సంపూర్ణంగా బందు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ నాయకులు ఆలేటి యాదగిరి, అందే అశోక్, మద్దూరు మండల జేఏసీ చైర్మన్ రామడుగు బాలరాజు, నాయకులు కనక చంద్రం, శ్రీశైలం , అల్లా రమేష్, భద్రయ్య, జంగిలి యాదగిరి, ఇండ్ల చంద్రమౌళి, సుందరగిరి సత్యనారాయణ, కృష్ణమూర్తి, శ్రీకర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

కొండపోచమ్మ ఆలయం హుండీ లెక్కింపు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిదిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన శ్రీ కొండపోచమ్మ ఆలయ హుండీని శనివారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. మూడు నెలల 20 రోజులుగా భక్తులు సమర్పించిన నగదును, బంగారు ఆభరణాలు, విలువైన కానుకలను లెక్కించారు. 3 నెలల 20 రోజులగా హుండీ లెక్కించగా ఆదాయం రూ.7,95,105 లు వచ్చినట్టు దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో మోహన్ రెడ్డి, సర్పంచ్ రజిత రమేష్, ఎంపీటీసీ కావ్య దుర్గయ్య ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఈ ఆదాయాన్ని ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. దేవాలయంకు వస్తున్న భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, కనకయ్య, హరిబాబు, లక్ష్మణ్, రమేష్, యాదగిరి, కొండయ్య లక్ష్మణ్, గోవర్ధన్, తిరుపతి, ఐలయ్య, కృష్ణమూర్తి, మల్లయ్య చిన్న, సంజీవులు, శ్రీను సుధాకర్, చందు , అంజయ్య, కనకయ్య, పాల్గొన్నారు.

గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం జాలిగామ, గిరిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో అనేక నిధులు మంజూరు అవుతున్నట్లు వారు చెప్పారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారన్నారు. అంతేకాకుండా సామాజిక భవనాలు నిర్మిస్తున్నామన్నారు. అన్ని వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వారు చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద పేదవారికందరికీ ఇల్లు నిర్మించుకుంటే సాయం చేస్తామన్నారు. గృహలక్ష్మి పథకం పేదలకు వరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అమరావతి శ్యామ్ మనోహర్, జెడ్పిటీసీ భంగం మల్లేశం, స్థానిక ఎంపీటీసీ రాజిరెడ్డి, సర్పంచ్ శివయ్య, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు బెండ మధు, తిరుపతి రెడ్డి, బాలచంద్రం పాల్గొన్నారు.

దేవులపల్లి రమేశ్‌కు శ్రీశ్రీ కళా వేదిక ప్రశంసలు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల తెలుగు అతిథి ఉపాధ్యాయుడు దేవులపల్లి రమేశ్ శ్రీ శ్రీ కళావేదిక ద్వారా ప్రశంసలు పొందారు.ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఇటీవల అమ్మ- నాన్న ఓ వృద్ధాశ్రమం అనే అంశంపై నిర్వహించారు. అంతర్జాల కవితల పోటీల్లో పాల్గొని కవిత గానం చేసినందుకు ఉత్తమ కవిత నిలిచించింది. అంతర్జాతీయ స్థాయిలో అభినందనలతో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమాండ ప్రతాప్ అంతర్జాలం ద్వారా పంపిన ధ్రువపత్రాన్ని రచయిత దేవులపల్లి రమేశ్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన సిద్దిపేట విద్యార్థులు

నవ తెలంగాణ-సిద్దిపేట

గత నెలలో పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్లో జరిగిన జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్స్‌లో తమ పాఠశాల విద్యార్థులు మొత్తం 6 గోల్డ్ మెడల్స్, 8 సిల్వర్ మెడల్స్, 15 కాపర్ మెడల్స్, ప్రాశంసపత్రాలు అందుకున్నారని పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సురేష్ గౌడ్ తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ భాగ్యరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లీ తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం

నవతెలంగాణ- మద్దూర్: ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని.మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జె ఏ ఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వైద్యులు పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ప్రజలు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారిని మర్యాదపూర్వకంగా చూడాలని ఆయన కోరారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో వైద్య శాఖలో కీలక మార్పులు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. మంత్రి తన్నీరు హరీష్ రావు నిరంతరం వైద్య సిబ్బంది ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ నిర్వహిస్తూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నాడని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నారని, గర్భిణీ స్త్రీల వైద్య పరీక్షల కోసం ప్రభుత్వమే 102 వాహనాన్ని ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షలు చేయించి తిరిగి వాహనంలో వారి ఇంటికి చేరవేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తల్లి బిడ్డలను క్షేమంగా వారి ఇంటికి ప్రభుత్వ వాహనంలోనే తీసుకువచ్చి వదిలిపెడుతున్నారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనంతరెడ్డి, ఎంఈఓ మొగుళ్ళా నర్సింహారెడ్డి, పి ఆర్ ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రజిత, సీనియర్ అసిస్టెంట్ సదయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మరోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- త్వరలో ప్రతిపక్షాల దిమ్మతిరిగే మేనిఫెస్టో విడుదల
- 5 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన
- బీడకన్నె ను దత్తత తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తా
- మంత్రి హరీష్ రావు







నవతెలంగాణ-ఝరాసంగం

రానున్న ఎన్నికలలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ ఖాయమని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం ఝరాసంగంలో రోడ్డు విస్తరణ కోసం రూ.5 కోట్ల మంజూరు కాగా శంకుస్థాపన చేశారు. అలాగే స్థానిక కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిడకన్నె గ్రామానికి వెళ్లిన మంత్రికి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించి మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అందరి సంక్షేమాన్ని కోరుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్షాల దిమ్మతిరిగేలా మేనిఫెస్టో తయారు చేస్తున్నారన్నారు. దీనిని వెల్లడించిన తర్వాత ప్రతిపక్షాలు చెప్పుకోవడానికి ఏముండదన్నారు. బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇప్పటికే దేశంలో ఆదర్శంగా నిలిచాయన్నారు. చేపట్టబోయే ఈ మేనిఫెస్టో రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి చెందుతుందన్నారు. బిఆర్ఎస్ అందరూ ఆశీర్వదించి ఇక్కడి ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిడ్డ కన్నె గ్రామ రైతుల అభ్యున్నతి కోసం రూ.1.26 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. 154 మంది రైతులకు చెందిన 351 ఎకరాలలో బోర్లు వేసి సేద్యానికి కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామంలో పూర్తిస్థాయి సర్వే చేసి భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన మహిళలు సంఘటితంగా ఉండి సేంద్రియ వ్యవసాయం చేస్తూ దేశ విదేశాలకు ఆదర్శంగా నిలిచారని కొనియడారు. రైతుల రుణమాఫీ డబ్బుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎస్సీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నరోత్తం, టి ఎస్ ఐ డి సి చైర్మన్ తన్వీర్, సి డి సి చైర్మన్, టి ఎస్ టి పి సి సి చైర్మన్ మఠం బిక్షపతి, ఉమాకాంత్ పాటిల్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచయ్య స్వామి, ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఆశా వర్కర్ల తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. శనివారం నాటికి సమ్మె పదమూడవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆశ వర్కర్లకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు తమ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని కోరుతూ గత 13 రోజుల కాలంగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోగా సమ్మెను విచ్చినం చేయడానికి అనేక కుట్రలు పడుతూ మరోవైపు అక్రమ అరెస్టులకు గురిచేస్తుందన్నారు. ఆశా వర్కర్లకి ఫిక్స్ వేతనం రూ.18000 వేతనం ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, తదితర డిమాండ్లు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమ్మె చేస్తున్న నాయకులతో చర్చలు జరిపి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం పట్టింపులకు పోయి బెదిరింపులు గురి చేసే మాత్రం సహించబోమని దానికి తగిన గుణపాఠం చెపామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ నాయకురాలు చెల్లారపు నీరజ, రెడ్డబోయిన బాలమణి, విజయలక్ష్మి, లలిత, కవిత, సంతోష, విజయ, యాదమ్మ, సంరక్ష తదితరులు పాల్గొన్నారు.

సీఎం అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయం



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. యాదగిరి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో సుమారుగా 23 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రతిరోజు అల్పాహారం అందుతుందన్నారు. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర వ్యాప్తంగా జీపు జాత చేపట్టి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అత్యంత అవసరమని సర్వే ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. సర్వే అనంతరం సంబంధిత డాక్యుమెంట్ ను ప్రభుత్వాన్ని కూడా అందజేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పథకాన్ని పాఠశాలలో ప్రవేశపెట్టడం స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎక్కువమంది పేదరికంలో ఉండడం వలన ఉదయం పూట ఆహారం తీసుకోకుండా పాఠశాలకు హాజరవడంతో ప్రార్థన సమయంలో అనేకమంది విద్యార్థులు కింద పడిపోయేవారని గుర్తు చేశారు. అల్పాహార పథకం ఇప్పటికే కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ పథకం పాఠశాలలో అమలు కావడం వలన విద్యార్థుల డ్రాప్ అవుట్ సంఖ్య తగ్గుతుందని, విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు అందే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల సంఖ్య రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈనెల 26 నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో నిరంతరంగా ముఖ్యమంత్రి అల్పాహార పథకం కొనసాగుతుందని తెలిపారు.

కమిషన్లు దండుకోవడంపైనే ముత్తిరెడ్డికి శ్రద్ధ

- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి



నవతెలంగాణ- కొమురవెల్లి

నియోజకవర్గ అభివృద్ధి సోయిని మర్చిపోయి ప్రజలను పట్టించుకోకుండా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తిరుగుతున్నాడని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ జనగామ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మార్చుతున్నారన్న ప్రచారం ప్రారంభంతోనే నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా తిరుగుతున్నాడని, హడావిడిగా పూర్తికాని పనులను ప్రారంభిస్తూ కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు ఓట్లేసిన పాపానికి సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్న ముత్తిరెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గంలో, గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు ప్రొసీడింగులు మొదటి దఫా డబ్బులు ఇస్తుంటే, ముత్తిరెడ్డి తనకు వచ్చే కమిషన్ల కోసం తిరుగుతున్నారన్నారు. వడగండ్ల వానకు యాసంగి పంట నష్టం జరిగితే ఊరురా తిరిగి పదివేల రూపాయలు ఇప్పిస్తానని రైతులకు హామీ ఇచ్చి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఎక్కడ కమిషన్లు వస్తాయో అక్కడి ఫైళ్లను కదిలిస్తున్నాడని, బావ, బామ్మర్దులు కలిసి పది సంవత్సరాల్లో నియోజకవర్గ సంపదను దోచుకున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కిష్టారెడ్డి, మండల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, శ్రవణాచారి, ఉల్లంపల్లి నర్సవ్వ, తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయడమే లక్ష్యం

- పేదలకు సేవ చేయడం అంటే నాకు ఎంతో ఇష్టం.
- మానవసేవే మాధవసేవ
- రాజ మహేందర్ రెడ్డి





నవతెలంగాణ-మిరుదొడ్డి

మానవసేవే మాధవసేవ అనే నినాదంతో పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుంది. తాను చేసిన కష్టంలో కొంత పేదలకు అందిస్తే వారికి ఎంతో సంతోషంగా ఉంటుందనే ఉద్దేశంతోనే తన సొంత ఊరిలో కొంతమందికి అపర్ణస్తం అందించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సిద్ధం రాజ మహేందర్ రెడ్డి ఉన్న ఊరుకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పేదలకు ఎంతో మందికి ఆర్థిక సాయం అందించారు. తెలంగాణ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం ఆయనకు అండగా ఉంటూ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వం నుండి కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు పాల్గొని ప్రజలకు సేవలు అందిస్తున్నాడు. సేవ చేస్తే తమ మనసుకు ఎంతో సంతృప్తిగా ఉంటుందనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.. గ్రామంలో పోచమ్మ దేవాలయంతో పాటు వివిధ రకాల దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజాలకు గ్రామంలో విశ్రాంతి తీసుకునేందుకు గ్రామపంచాయతీ మరియు విలేజ్ పార్క్ వద్ద బెంచ్‌లను సొంత ఖర్చుతో ఏర్పాటు చేశారు. నిరుపేద కుటుంబాలకు సేవ చేయడంలో వారి కుటుంబం ముందంజలో ఉండి సేవలు చేసే తపన కలిగి ఉన్నవారన్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటూ ఉన్న ఊరు ను కన్నతల్లిలా చూస్తూ పేద ప్రజలకు అండగా ఉన్న వ్యక్తి రాజ మహేందర్ రెడ్డి అని, సొంత గ్రామంనికి చెందిన ప్రజలకు సేవ చేస్తూ గ్రామాభివృద్ధికి సహకరించడం కొంతమందికే కలిగి ఉంటుందని స్థానికులు తెలుపుతున్నారు.

సీఎం కేసీఆర్ అంటేనే నమ్మకం

- గృహలక్ష్మీతో సొంతింటి కల సాకారం
- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ అంటే నమ్మకం అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో 122 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారులు మహిళలు అందరూ కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పెద్ద ఎత్తున నినాదాలతో వారు సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళే ఇంటికి లక్ష్మి అని నమ్మే ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం ద్వారా ఇచ్చే డబ్బును నేరుగా మహిళల అకౌంట్లోనే జమచేయాలని నిర్ణయించారన్నారు. మధ్యవర్తులు నేరుగా ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలను ఇంటి మహలక్ష్మి పేరు మీద జమ చేయబడతాయన్నారు. మహిళలు ప్రతి రూపాయి పొదుపుగా సద్వినియోగం చేసి ఇంటిని నిలబెడతారని ఉద్దేశ్యంతో ఈ పథకానికి గృహలక్ష్మీ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. సద్ది తిన్న రేవు తలవాలి సహాయం చేసిన వారిని మరవొద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం యూత్‌కు స్పోర్ట్స్ పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ఎంపీటీసీ ఆనందం, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామా పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, ఉప సర్పంచ్ చంద్రకళ, వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, నాంపల్లి, ఎల్లయ్య, అదెపు శ్రీనివాస్, అయ్యాలం, సంతోష్, సాకలి శ్రీనివాస్, బిక్షపతి, బాలయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ-చేర్యాల

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించే హెల్త్ సబ్ సెంటర్, సీడీఫ్ నిధులు రూ.5 లక్షలు, ఎస్ ఆర్ ఈ జీ ఎస్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు శనివారం సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమర్ సుల్తానా, ఉప సర్పంచ్ మీస రవితేజ, వార్డు సభ్యులు మేడిపల్లి ప్రసన్న, మొగుళ్ల రేణుక,కుందారం విప్లవ కుమారి, దొమ్మాట బాల మల్లయ్య మరుమాముల కిషన్, అవధూత కిష్టయ్య, పెద్దింటి నరేష్, పీహెచ్‌సీ డాక్టర్ లు, ఆశా వర్కర్లు,రైతుబంధు నాయకులు, అలిబిల్లి రాములు, మహమ్మద్ అబ్దుల్ రజాక్, కొంగరి వెంకట మావో, కొంగరి శ్రీధర్ స్వామి,కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండలంలోని పెద్దరాజుపేట గ్రామంలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులు రూ.6 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డుకు సర్పంచ్ నూనె వెంకటేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గర్నెపల్లి రాము, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఐటీ సెల్ అనే సంస్థలో రాహుల్ గాంధీని రావణాసురునిగా ఫోటోలు చిత్రీకరించడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీని రాక్షసు లా బొమ్మను తయారుచేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండలం అధ్యక్షులు బంక చందు, అక్కన్నపేట అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, వల్లపు రాజు మడప యాదవ రెడ్డి, బోనాగిరి రజిత వెన్నరాజు బూరుగు కిష్ట స్వామి పోతుగంటి బాలయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

ప్రతి ఆడబిడ్డకు కానుకగా బతుకమ్మ చీరలను సీఎం కేసీఆర్ అందజేయడం జరుగుతుందని వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక వేణుగోపాల్ అన్నారు. నంగునూరు మండలం గట్లమల్యాల, కొండంరాజ్ పల్లి, నంగునూరు గ్రామాల్లో శనివారం ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలను గ్రామ సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మహిళలు ఆత్మగౌరవంగా జీవిస్తున్నారని తెలిపారు. సర్పంచులు తిప్పని రమేష్, నారోజు విజయలక్ష్మీ బ్రహ్మాచారి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్,సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్,కోఆప్షన్ సభ్యుడు రహీం పాషా, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మహేశ్వర్ సేవలు ప్రశంసనీయం



నవతెలంగాణ-అక్కన్నపేట

మల్లంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుదీర్ఘకాలం పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన చీకోటి మహేశ్వర్ సేవలు ప్రశంసనీయమని అక్కన్నపేట మండల విద్యాధికారి మొగుళ్ళ నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల మల్లంపల్లిలో జరిగిన మహేశ్వర్ పదోన్నతి, అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహేశ్వర్ సార్ కేవలం అకాడమిక్ పరంగానే కాకుండా సహపాఠ్యాంశాలు క్రీడల్లోనూ ఎంతో అభివృద్ధి చేసి, క్రీడాకారులను రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించారన్నారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రంగ సార్ మాట్లాడుతూ మహేష్ సేవలను కొనియాడారు. అనంతరం మహేశ్వర్ మాట్లాడుతూ గ్రామస్తులు ఉపాధ్యాయులు సహకారంతో తాను ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశానని చెప్పారు అనంతరం గ్రామస్తులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు మహేశ్వర్‌తో పాటు బదిలీపై వెళ్లిన మరో ఉపాధ్యాయురాలు రజితను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ మార్క తిరుపతి గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ సూదుల సతీష్ గౌడ్, పాల్గొన్నారు.

వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు



నవతెలంగాణ-సిద్దిపేట: వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు భాగంగా శనివారం జిల్లా అటవీధికారి కొత్తపల్లి శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి తేజోవనం అర్బన్ పార్క్‌లో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్బన్ పార్కులో సందర్శకుల కొరకు 10 సైకిలను అందుబాటులోనికి తెచ్చామని తెలిపారు. ప్రతి ఒక్కరు వన్యప్రాణులను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అటవీ క్షేత్ర అధికారి ఇక్రముద్దిన్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.